THE ANDHRA PATRIKA (WEEKLY EDITION) MADRAS.

అమ్మకమునకు సిద్ధముగా ఉన్నది
అలెగ్జాండర్ డ్యూమా రచించిన
కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో
(మొదటి, రెండవ భాగములు)
అనువాదం : నూతంపూడి సీతారాం.
ఒక్కొక్క భాగము వెల 3-8-0
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

LIBRARY MADRAS

ఆంధ్రపత్రిక

318264

సిద్ధముగానున్నది ! సిద్ధముగానున్నది !
టామ్ సాయర్
(మార్క్ ట్వేన్) వెల 2-0-0
అనువాదం : సండూరి రామమోహనరావు.
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

Regd. No. M, 5745 - సంపుటం 39. సంచిక 103 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. ఆదివారం 13-7-1952 వెల 2 అణాలు. హాలీ 0-2-4.

భాషారాష్ట్రసమస్యపై పార్లమెంటులో అనధికార తీర్మాన ఓటమి

ప్యాంగ్యాంగ్‌పై సమితి విమానాల అగ్నివర్షం

మిలటరీ స్థావరాలపై భీషణమైన దాడి

టోకియో, జులై 11 : ఐక్యరాజ్య విమానాలు ఈ వేళ ఉత్తరకొరియా రాజధాని అయిన ప్యాంగ్యాంగ్ మీదను, దానికి దక్షిణంగా 25 మైళ్ళ దూరంలోవున్న క్వాంగూ, 35 మైళ్లలోవున్న సారివాన్‌లమీదను తెరలు తెరలుగా మూడు పర్యాయాలు భీషణమైనదాళ్లు సాగించాయి.

ఈ దండయాత్రలో అమెరికన్ విమానవాహకాలు కాకుండా బ్రిటిష్ ఆస్ట్రేలియన్, దక్షిణ ఆఫ్రికా విమానాలు, అన్నీ మొత్తం 400 జాకా పాల్గొన్నాయి.

కమ్యూనిస్టుల ఆయుధోత్పత్తి యంత్రాగారాలు, మిలిటరీ స్థావరాలు, మందుగుండు సామగ్రి పాతరలు, ఒక్కటేమిటి మిలిటరీదృష్ట్యా ప్రాధాన్యం వున్న ప్రతిలక్ష్యం ఈ బాంబుదాడికి గురిఅయింది.

కమ్యూనిస్టులు అనేక నెలలుగా ఆయుధాలూ మందుగుండు సామగ్రి పోగుచేసి పోగుచేసి, యంత్రాగారాలను మరమ్మత్తుచేసి పడిన శ్రమఅంతా ఒక్కరోజులో ఈ విధంగా వ్యర్థం అయిపోయింది. ప్రత్యర్థుల మిలిటరీ లక్ష్యాలను కాగా పరిపక్వం కానిచ్చి చివరికొక్క పారి ఉన్నట్టుండి దెబ్బ తీయటం ఐక్యరాజ్యాలవారి విధానం. ఈసారికూడా అదే పద్ధతిని మిత్రరాజ్యాలు అవలంబించాయి. ఐక్యరాజ్య విమానాలు ఇవాళ మొత్తం 868 దాళ్లుజరిపి, 1,00,000 పౌన్లు మందుగుండుసామాను 600 రాకెట్లు, 500 టన్నుల బాంబులు ప్రయోగించాయి.

ఐక్యరాజ్య విమానాలకు ఈ దండయాత్రలో 47 కమ్యూనిస్టు జెట్ విమానాలు తారపిల్లాయి. కమ్యూనిస్టు విమానాలకు ఐక్యరాజ్య విమానాలకు రెండుచోట్ల సంఘర్షణ జరిగినట్లు, ఈ సంఘర్షణలలో ఒక కమ్యూనిస్టు విమానం పాంతం ధ్వంసంకావటం మరి రెండు పాడవటం జరిగిందనీ తెలుస్తున్నది.

టాసు వార్త

ఈ ఉదయం 10 గంటలు మొదలు కాని 11-30 గంటలవరకు అమెరికన్ విమానాలు ప్యాంగ్యాంగ్‌లో జనాకీర్ణమైన ప్రదేశంలో బాంబులు పడవేసి వేలాదిగా స్త్రీలను శిశువులను వృద్ధులను హతమార్చినట్లు టాస్ ప్రకటించింది.

కమ్యూనిస్టు యుద్ధఖైదీల నందర్శించారి ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా తమకు అప్పగించివేయవలసిందేనని పెకింగు రేడియో ఈవేళ పునరుద్ఘాటించింది.

న్యూయార్క్ స్టాక్ మార్కెట్ సంతోషం

న్యూయార్క్, జులై 12. ఐసన్‌హోవర్ విజయం న్యూయార్క్ స్టాక్ మార్కెటుకు విపరీత ప్రోత్సాహం ఇచ్చింది. కరిక్రయల షేర్లు చాలా పెరిగినవి.

జపాన్ శాంతిఒప్పందం, పసిఫిక్ ఒప్పందాలకు సూత్రధారిఅయిన జాన్ ఫాస్టర్ డలెస్, ఐసన్‌హోవర్ అధ్యక్షుడుగా ఎన్నికయితే ఆయనకింద తాను విదేశాంగమంత్రిగా పనిచేయటానికి సిద్ధమని నేడు ప్రకటించారు.

గణేశ ఉత్సవాల్లో పాడే పాటలు

సతారా మెజస్ట్రేటుకు ముందు చదివి వినిపించాలట

బొంబాయి, జులై 11: అతడికంటే ఘనుడు ఆచంట మల్లన్న అని అంటారు. అట్లాగే ఏపని చెయ్యబోయినా విఘ్నాలు రాకుండా మనం మొక్కుకునే వినాయకుడికే ఇప్పుడు తన పూజకు విఘ్నం రాకుండా చూసుకోవలసిన పరిస్థితి సతారాలో ఏర్పడింది. దక్షిణ సతారా జిల్లా మెజస్ట్రేటుచేసిన ఒక పుత్తరవువల్ల స్థానిక మేజస్ట్రేటులకు విఘ్నేశ్వరుడి పూజలకే విఘ్నం రాకుండా చూసే ఉపరివినాయకత్వ యోగం పట్టింది.

రాబోయే వినాయకచవితి ఉత్సవాల్లో పాడేపాటలన్నీ, భజన కీర్తనలనూ, సంవాదాలనూ మొట్టమొదట ఒక మేజస్ట్రేటుకు చూపి, ఆయన అనుమతించిన తరవాతనే వాటిని పాడుకోవాలని జిల్లా మేజస్ట్రేటు ఉత్తరువు చేశాడు. అంటే ఈ ప్రార్థనలనో, పద్యాలనో ముందు మేజస్ట్రేటు దగ్గరో ఆయన నియమించే కమిటీ ఎదటనో చదివి, ఆ తరవాతనే విఘ్నేశ్వరుడిని అర్చించాలన్నమాట.

గణేశోత్సవాలలో పాడే పాటలు, కీర్తనల్లో రాజకీయ, మతవర్గ కలహాలు కలిగించే అంశాలేమీ లేకుండా చేయటమే ఈ ఉత్తరువుకు కారణమని తెలుస్తున్నది. గణేశోత్సవాలలో రాజకీయ ప్రచారాలు చేయటమన్నది బొంబాయిరాష్ట్రంలో తిలక్ కాలం నుంచీ ఉన్నది.

ఎం. వి. కృష్ణప్ప

న్యూఢిల్లీ, జులై 11 : పార్లమెంటులోని మైసూరుప్రతినిధి శ్రీ ఎమ్. వి. కృష్ణప్పగారు ఆహారవ్యవసాయశాఖకు పార్లమెంటరీ కార్యదర్శిగా నియమించబడినారు. కృష్ణగారు రేపు పదవీస్వీకారం చేస్తారు.

నిజాంభరణం బాధ్యత ఢిల్లీదే

ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారి వివరణ

హైదరాబాదు, జులై 11 : నిజాముకు పాలకు 50 లక్షలు భరణమిస్తున్నారనీ, ఈ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే ఇస్తున్నదనీ నేడు శాసనసభలో ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావుగారు కొండా లక్ష్మన్ (కాం) గారి ప్రశ్నకు ప్రత్యుత్తర మిచ్చారు. ఈ భరణం నిజాం జీవిత పర్యంతం ఇస్తారనీ, దీని భారం రాష్ట్రకోశాగారంపై పడదని కూడా ముఖ్యమంత్రి తెలిపారు. ఈ మొత్తమును రాజ్యాంగంలో 291-వ విధంద ప్రకారం నిర్ణయించి, అది చెల్లించే హామీ ఇచ్చారు. నిజాం భరణంలో కొంత తగ్గింపు కోరారన్న విషయం ప్రభుత్వానికి తెలియరాలేదు అనికూడా ముఖ్యమంత్రి అన్నారు.

(స్వ. వి)

'భూస్వాములు, భూమి అసలే లేనివారూ ఉండడం పొసగదు'

భూసంస్కరణలకు ఇదే ఆధారసూత్రమని కేంద్ర ప్లానింగ్ మంత్రి వివరణ

(స్వకీయ విలేఖరి)

హైదరాబాదు, జులై 11 : కొద్దిమంది చేతులలో ఎక్కువ భూమి ఉండడం, భూమి అసలే లేకుండా ఎంతో మంది వుండడం పొసగదనే దృష్టితోనే భూసంస్కరణల సమస్యను వీక్షించాలని భారత ప్రభుత్వ ప్లానింగ్ మంత్రి గుల్జారీలాల్ నందా నేడిక్కడ పత్రికాప్రతినిధులతో గోష్ఠిలో అన్నారు.

నందా హైదరాబాదు ప్రభుత్వం తలపెట్టిన భూసంస్కరణలు, ముఖ్యంగా కౌలుదారీచట్టం సవరణ, గురించి ప్రభుత్వాధికారులతో సంప్రతిస్తున్నారు. ఈ గోష్ఠిలో వారు తమ సంప్రతింపుల ధోరణిని పురస్కరించుకొని ఇంకా ఇట్లా అన్నారు: రైతుకు ఉండవలసిన భూమి గరిష్ఠప్రమాణం, ఆర్థికంగా సరిపడే కనీసప్రమాణం నిర్ణయించే విషయంకూడా ఆలోచనలో వుంది. రాష్ట్ర ప్రభుత్వంలో కొలదిరోజులలో ఒక నిర్ణయానికి రాగలదని తలుస్తున్నాను. కౌలుదారీ చట్టం సవరణబిల్లు శాసనసభ వచ్చే సమావేశంలో ప్రతిపాదితం కావచ్చు.

తర్వాత నందా భారతదేశం మొత్తంమీద భూసంస్కరణల గురించి ఇట్లా అన్నారు: కేవలం సిద్ధాంతాల ననుసరించే ఈ సమస్యను పరిష్కరించలేము. ఉత్పత్తి, భూమిమీద ఒత్తిడి ఎక్కువగా వున్నచోట్ల దానిని తగ్గించేమార్గం ఏర్పాటు చేయడం దృష్ట్యా దీనిని పరిష్కరించాలి. దీనివలన, ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు విరుద్ధంగా గ్రామాలలో కొనవచ్చే వ్యత్యాసాలు తొలగించే వీలు కలగాలి. గ్రామాలలో భూమి ప్రధాన జీవనాధారం. కనుక రైతులపై కౌలుభారం ఎక్కువ లేకుండా చేయాలి. అందుకనే ప్లానింగ్ కమీషన్ 'సమష్టి గ్రామ నిర్వహణ సంఘము'లను ఏర్పాటు చేయాలని సూచించింది. వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం ఏమి తలపెట్టినప్పటికీ బహుప్రయోజన సహకార సంఘాలుగానీ, పంచాయతీలుగానీ ఏర్పాటు చేసుకోవడం వల్లనే కర్షకులకు లాభంకలుగుతుంది. క్రమంగా భూమిమీద ఒత్తిడి తగ్గించడానికి కుటీర పరిశ్రమలను ప్రోత్సహించి, జనశక్తిని వివిధ ప్రయోజనాలకు వినియోగించడం అవసరం.

రైతుకు ఉండవలసిన భూమి గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించాక, ఆ ప్రమాణానికి మించివున్న భూమిని కోల్పోయేవారికి పరిహారం ఇవ్వాలన్నది సూత్రప్రాయంగా అంగీకరించడ మైనదని నందా ఒక ప్రశ్నకు ప్రత్యుత్తర

(4 వ పేజీ చూడుడు)

ప్రతికూలంగా 261, అనుకూలంగా 77 వోట్లు

ముందు ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటు చెయ్యాలని అనంతశయనంగారి సలహా : చర్చకు కట్టూ జవాబు

న్యూఢిల్లీ, జులై 12: భాషారాష్ట్రాల స్థాపనకై కమ్యూనిస్టు సభ్యుడు తుషారకాంతి చటర్జీ ప్రతిపాదించిన అనధికార తీర్మానం రెండు రోజులపాటు చర్చ జరిగినమీదట నేడు పార్లమెంటులో వీగిపోయింది. అనుకూలంగా 77 వోట్లు, ప్రతికూలంగా 261 వోట్లు వచ్చినవి.

కాంగ్రెసు సభ్యుడు అనంతశయనం అయ్యంగార్ మాట్లాడుతూ "ముందు ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటుచేయండి. ఆ తరవాత, మద్రాసు నగరాన్ని తమిళులకు వదిలేదీ, లేక ఆంధ్రులూ తమిళులూ పంచుకోవలసినదీ, లేక అది కేంద్రపాలిత రాష్ట్రంగా ఉండవలసిందీ చర్చించుకోవచ్చును" అని సూచించారు.

తాను సిద్ధాంతరీత్యా భాషారాష్ట్ర స్థాపనను ఆమోదిస్తున్నానని అయితే ప్రస్తుత పరిస్థితుల్లో అది వాంఛనీయమూ కాదు, ఆచరణ సాధ్యమూ కాదు అనీ ఆయన అన్నారు. చిట్టచివరకు దేశం భాషలను పట్టివిభజించకతప్పదని ఆయన ఉద్ఘాటించారు.

హైదరాబాదుపై ప్లెబిసైట్ జరపాలి

కమ్యూనిస్టుసహాయకుడు గోపాలన్ గారు మాట్లాడుతూ హైదరాబాద్ ప్రజలు సంస్థానాన్ని భాషాప్రాంతాలుగా విభజించాలని కోరుతున్నారో లేదో జనవాక్య నిర్ధారణ జరిపి చూడవలసిందని ప్రధాని నెహ్రూను సవాలు చేశారు.

రెండవరోజు చర్చ: కట్టూ సమాధానం

భాషాప్రయుక్త రాష్ట్రాలను గూర్చి చర్చకు సమాధానం ఇస్తూ ఈ రాష్ట్రాలను కోరేవారు కొంచెం ఓపిక పట్టాలని, ఇప్పుడు ఈ సమస్య అంతిముంచుకు పోయిన సమస్య ఏమీ కాదని హోంమంత్రి డా॥ కట్టూ స్పష్టం చేశారు.

అయితే ఈ సమస్యను త్వరలో పరిష్కరించడానికి ప్రయత్నించవలసిన అవసరం వున్నదని అంగీకరిస్తూ, ప్రస్తుత పరిస్థితులు మాత్రం అందుకు అనుకూలంగా లేవన్న సంగతిని గుర్తించాలని ఆయన సభ్యులను కోరారు. ఈ భాషాధారక సమస్య అనేక వివాదాలకు కారణంగా వుంటున్నది. ఇప్పుడు వాటిని రెచ్చగొట్టడం ఏవిధంగానూ మంచిది కాదు. రెచ్చగొడితే ప్రజలలో రవరవలు పుట్టుకువస్తాయి అని ఆయన అన్నారు.

జాండరీ కమిషన్‌ను నియమించాలన్న కోరికనుగూర్చి మాట్లాడుతూ, అది అల్పమైన విషయాలను పరిష్కరించడానికి నియమించ బడవలసిందే గాని, అన్ని వివాదాలను పరిష్కరించడానికి మాత్రం తగిందికాదు. ముందు ఈ విషయమైవున్నది వివాదాలన్నింటిని పరిష్కరించుకుంటే, అనంతరం అల్పవిషయాలను గూర్చిన పరిష్కారానికి ఇట్టి కమిషన్‌ను నియమించవచ్చు. అని డా॥ కట్టూ స్పష్టంచేశారు.

నేడు తిరిగి పార్లమెంటులో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ తుషార్ చటర్జీ భాషారాష్ట్ర తీర్మానంమీద చర్చజరిగింది. ఈ చర్చను సేర్‌గోవిందదాస్ నేడు ప్రారంభించారు. భాషాప్రయుక్తరాష్ట్ర సిద్ధాంతం వారికు సమ్మతమైనదగాని, ఈ తీర్మానాన్ని నేను బలపరచడం లేదు. ఇవ్వాళ్ల కాకపోతే రేపైనా ఈ సమస్యను తేల్చవలసిందే. ఏదో ఒక రాష్ట్రాన్ని తీసుకుని దాన్ని భాషాధారకంగా విభజించేకంటే, దేశాన్నంతా ఓ విధంగా విభజించడం మంచిది. అట్టి పద్ధతికి అంత కష్టం ఏమీ వుండదని గూడా నా అభిప్రాయం. అప్పుడుగూడా రాష్ట్రాలు ఇప్పటికన్నా పెద్దగా ఏమీ మారవు. బొంబాయి, సౌరాష్ట్ర, మధ్యప్రదేశ్ అన్న పేరులతో వున్నవి హిందీ భాషారాష్ట్రంగానూ, గుజరాతీ భాషారాష్ట్రంగానూ, మరాఠీ భాషారాష్ట్రంగానూ రూపొందుతాయి. అట్లాగానే పటంలో రైల్వేజోన్‌లను అనుసరించి దేశాన్ని విభజించడం మంచిదని ఆయన సూచించారు.

శ్రీ రుణచంద్రసహా భాషాప్రయుక్తంగా దేశాన్నంతా విభజించడం అసాధ్యం అని, ఆర్థిక స్తోమత్తు, పరిపాలనా సౌకర్యం వీటినిగూడా ఈ సందర్భంలో మనస్సులో వుంచుకోవాలని అన్నారు. బీహారులోవున్న బెంగాలీ ప్రజకు తల్పించబడుతున్న ఇబ్బందులను గూర్చి గూడా ఆయన ప్రసంగించారు. సంతాల్ పర్గణాలోను, ఛోటనాగపూర్‌లోను ఎన్నికల ఫలితాలను చూచి బీహారు నాయకులు కళ్లు తెరవడం మంచిది. బెంగాలును బ్రిటిష్‌వాళ్లు విభజించినప్పుడు బయాలుదేరిన ఉద్యమానికి శిక్షగా, వాళ్లు ఈ జిల్లాలను బెంగాలునుంచి విడదీసి బీహారుకు ఇచ్చారు. కాంగ్రెసు ఇది తగనిపని అని తీర్మానించి వుంది. బీహారునాయకులు అప్పుడు ఆ తీర్మానాన్ని అంగీకరించారు. అని ఆయన చెప్పారు.

శ్రీ అనంతశయనం అయ్యంగారు తాము భాషారాష్ట్ర విభజనకు వ్యతిరేకులం కామని, అయితే, ప్రస్తుత పరిస్థితులలో అట్టిసమస్యను గ్రహించడం ఉచితమా, అనుచితమా మాత్రమే చూడవలసివున్నదని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఐక్యతను సాధించడానికి పూనుకున్నప్పుడు, ఆ పని పూర్తికాకముందే ఇట్టితీర్మానాన్ని అంగీకరిస్తే, వారు దాన్ని అమలుజరపనన్నా జరపాలి, లేదా రాజీనామాఇచ్చి బయ

(4-వ పేజీ చూడుడు)

'విడిపోతానంటున్న ఆంధ్రదేశాన్ని విడగొట్టడమే ఉత్తమం'

ఈ సమస్యను భారతప్రభుత్వ నిష్పాక్షిక నిర్ణయానికి వదలాలని కౌన్సిలులో రాజాజీ వివరణ

మదరాసు, జూలై 12 : "ఆంధ్రరాష్ట్ర నిర్మాణావసరాన్నిగూర్చి పలువురు సభ్యులు ముఖ్యమైన ప్రసంగాలు చేశారు. ప్రజల ఈ రాష్ట్రవాంఛను కొందరు పార్టీ రాజకీయాల ప్రయోజనాలకు ఒక అస్త్రంగా చేసుకోవడం శోచనీయం. విడిపోతామని అంటున్నప్పుడు అంటిపెట్టుకొని ఉండమనటం నా మతం గాదు. నన్ను తెలిసినవారందరికీ ఈ సంగతి తెలుసు. అయితే దానికి సమయమూ సందర్భమూ గమనించాలి," అని మద్రాసు ముఖ్యమంత్రి కౌన్సిలులో బడ్జెటుపై చర్చకు సమాధానంగా చెప్పారు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్ట సవరణ బిల్లు

పొడిగింపు అగత్యం పై పార్టీలో కట్టూ ఉద్బోధ

న్యూఢిల్లీ, జులై 11 : ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం కాలపరిమితిని పొడిగిస్తూ ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణ బిల్లును గురించి కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ జనరల్ కౌన్సిలు ఈ వేళ చర్చ జరిపింది.

సౌరాష్ట్ర రాజస్థాన్‌లలో ప్రవర్తిల్లుతున్న పరిస్థితుల దృష్ట్యా ఏమి, ఆర్డినెన్సుల రూపంలో సమాజ విద్రోహుల చర్యలను అరికట్టడానికేమి, ఈ చట్టం మరికొంత కాలంపాటు అమలులో వుండడం అవసరం అని హోంశాఖామంత్రి డా॥ కట్టూ సభ్యులకు కాచ్చరిక చేసినట్లు తెలుస్తున్నది.

ఆతర్వాత, సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ కూడా డా॥ కట్టూవాదాన్ని బలపరుస్తూ సవరణ బిల్లును ఆమోదించవలసిందిగా సభ్యులకు సలహా ఇచ్చారు.

కృష్ణాజలాల పంపకంపై ఉద్రేకాలను రెచ్చగొట్టడం భావ్యంకాదని రాజాజీ హితవు

మద్రాసు, జూలై 12: "కృష్ణాజలాల పంపకాన్ని గూర్చి ఉద్రేకం రేగటం గర్హ్యం. ఈ ఆవేశం మతావేశంకన్న కులకలుల కన్న శృతిమించి పోతున్నట్లున్నది. నాకీపంగతిస్పష్టంగా కనబడుతోంది. జాతీయమైన ప్రతిసమస్యపైన పరస్పర ప్రయోజనము ఉండేటట్లుగా ద్వేషరహితంగా, ప్రశాంతంగా మనం వర్తించాలని కోరుతున్నాము" అని మద్రాసు ముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారిగారు నిన్న సాయంత్రం మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలు చర్చల్లో కృష్ణజలాల పంపక విమర్శకు సమాధానంగా చెప్పారు.

శ్రీ రాజగోపాలాచారిగారు ఇట్లా చెప్పారు: "ఇటువంటి విషయాలలో ఉద్రేకం కూడనిది. ప్రశాంతి మనస్కులమై మనం వ్యవహరించాలి. గుడ్డు పిల్ల కొందే, పిల్ల చచ్చిపోయిందని మనం గోలచెయ్యరాదు. తిల్లికోడి పంగతి మనం చూసుకోవాలి. కృష్ణాజలాల పంపకాన్ని గూర్చి మద్రాసు, బొంబాయి, హైద్రాబాదులకు పంపకం జరిగింది. అప్పుడే కృష్ణఅంతా రక్తపు టేరులై పారుతున్నట్లు కొందరు ఆక్రోశించారు. 'చుక్కలు' అనే పదంగూడా కొందరు వాడి నెత్తురును స్ఫురణకు తెచ్చారు. మంచిఆవేశంలో మాట్లాడారు. ఇట్టి సమస్యలగూర్చి ఆవేశం కూడదు. మానవకోటికి మనం సేవ చెయ్యదలచుకున్నప్పుడు ప్రకృతి శక్తులు అందరి ఉత్తమ ప్రయోజనానికి వచ్చేటటుల మనం వ్యవహరించాలి. ఈ ప్రకృతి సంపద అక్కడ ఉన్నదా ఇక్కడ ఉన్నదా అన్న ప్రశ్నే లేదు. పాత సిద్ధాంతాలు మారిపోయినయి. ఈ విషయమై ప్రతిపాదనలు జరిగి చర్చలు జరిగినప్పుడు మన వాదాలను మనం తెలుపుకొని, సమస్యను పరిష్కరించుకోవచ్చు. త్యాగాలు అంతా చెయ్యాలి. అప్పుడు మన ప్రయోజనానికి ప్రజలు జలాన్ని లభింపచేసి త్యాగం చెయ్యగలరు. మన కింతకు నదీజలాలు సముద్రంలోకి పోకుండా పాత్యమైనంత వరకు పద్వినియోగం కావడమే. తుంగభద్రుల కుతులనింపడానికి, సస్యాభివృద్ధికి ఈ జలాలు వినియోగం కావడమే మన లక్ష్యం"

తెన్నేటి విశ్వనాథం, ఆదిత్యన్, రామమూర్తి మున్నగువారు మాట్లాడుతారు.

అమెరికా అధ్యక్ష ఎన్నికలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా జనరల్ ఐసెన్‌హోవర్ నిర్ణయం

చికాగో, జులై 11: రాబోయేఅమెరికా అధ్యక్షుపదవి ఎన్నికల్లో తమ పార్టీతరఫున పోటీచేయడానికి జనరల్ డ్వయిట్ ఐసన్‌హోవర్‌ను అభ్యర్థిగా అమెరికన్ రిపబ్లికన్‌పార్టీ నేడు ఎంచుకున్నది. జనరల్ ఐసన్‌హోవర్ గత యుద్ధంలో యూరప్ రంగంలో మిత్రసేనల సర్వసేనానిగానూ, ఇటీవలవరకూ అట్లాంటిక్ సైన్య సర్వసేనానిగానూ ఉన్నారు.

ముఖ్య ప్రత్యర్థి రాబర్ట్ టాఫ్టకు అనుకూలంగాఉన్న వోట్లలో కొన్ని చివరిక్షణాల్లో ఈయనకు పడినందువల్ల ఈయన ఈ ఎన్నికలో అద్భుత విజయం పొందారు. పార్టీ సమావేశంలో వోటుచేసిన 1206 మందిలోనూ వివిధ అభ్యర్థులకూ ఈ కిందివిధంగా వోటుచేశారు.

ఐసన్‌హోవర్ 845, సెనేటర్ టాఫ్ట 280, గవర్నర్ వారెన్ 77, జనరల్ మెకార్థర్ 4

రాష్ట్ర ప్రతినిధులవారీగా వోటు జరిగినప్పుడు ఐసన్‌హోవర్‌కు రావలసిన మెజారిటీకన్నా 9 వోట్లు తక్కువవచ్చినవి. కాని ఆ వెంటనే మిన్నెసోటా రాష్ట్రప్రతినిధులు తమ ప్రతినిధి స్టాసెన్‌నువదిలి ఐసన్‌హోవర్‌ను బలపరిచారు. అక్కడినుంచి అనేక పనిగా చాలా రాష్ట్రాలవాళ్ళు ఐసన్‌హోవరు వైపుకి తిరిగిపోయినారు. గెలిచే పార్టీలో ఉండాలన్న ఆరాటంతో టాఫ్టపక్షంవాళ్ళుకూడా చాలామంది ఐసన్‌హోవరుకే వోటు చేశారు. వీధులనిండా జనంచేరి ఉత్సాహంతో ఐసన్‌హోవరును అభినందించారు.

రిపబ్లికన్‌పార్టీసభ్యుడు సెనేటర్ నిక్సన్ ఉపాధ్యక్షుపదవికి అభ్యర్థిగా నియమించబడ్డాడు.

భారత రాయబారి హర్షం

న్యూయార్క్, జులై 11: రిపబ్లికన్ పార్టీ అధ్యక్షు ఎన్నికల్లో తమ అభ్యర్థిగా జనరల్ ఐసన్‌హోవరును ఎన్నుకున్నందుకు భారత రాయబారి బి. ఆర్. సేన్ నేడు సంతృప్తిని వెల్లడించారు. సేనలకు శాంతికత్వంవహించటంలో ప్రసిద్ధుడయిన ఐసన్‌హోవర్ దేశానికి కూడా నాయకత్వం వహించగలరనీ, ఆయనకు ప్రపంచ వ్యవహారాలు బాగా తుండికన్నా ఎక్కువ అవగాహనలో ఉన్నవని సేన్ అన్నారు.

వెలువడుచున్నది !!
"శిశు విద్య"
(విద్యావిషయిక మాసపత్రిక)
సర్వాంగసుందరమై, విద్యావంతుల వ్యాస విరాజితమై, ఉపాధ్యాయ సోదరుల అదరాభిమానముల జూరగొన జూలై 30 వ నాటికి వెలువడుచున్నది. అమూల్యములైన వ్యాసములు వ్రాసివంపుడు.
సంవత్సర చందా రూ. 1-8-0 మాత్రమే. అడ్వర్టైజ్‌మెంట్లుఅంగీకరింతుము. వివరములకు వ్రాయుడు.
కార్యాలయము :
ఆత్మారాం అండ్ కో.,
పబ్లిషర్లు — ఉరవకొండ — అనంతపురం

షేలత్
క్విక్‌రిట్
ఫౌంటెన్ సిరా
ఫౌంటెన్ పెన్‌లకు అలీఘర్ నందలి కేంద్ర ప్రభుత్వపు టెస్టు హౌస్‌చే పరీక్షింపబడి ఆమోదింపబడిన ఇండియా దేశపు ఫౌంటెన్ పెన్ సిరా ఇది ఒక్కటే ఒకటి.
డాక్టర్ యస్. రాధాకృష్ణన్, కీ॥ శే॥ సర్దార్ పటేల్ లచే సిఫారసు చేయబడినది.
తయారు చేయువారు:
షేలత్ బ్రదర్సు, మద్రాసు-3.
ఏజంట్లు: సీతారాం జనరల్ స్టోర్సు ఏజన్సీస్, విజయవాడ.

ప్రకటన

"నాకు యింటు పెళ్లయిన కావురస్తురాలు గణిపెట్టి పుల్లమ్మ భర్తఅయిన సుబ్బయ్య అయిన భార్యను మైనరు కుమారుని వదలి పెట్టి వీరంకు మనోవర్తి పంపిణీ లు జరుపక దగ్గాలో గడ తేదీలతో తన మిత్రులపేర నోట్లు వగైరాలు వ్రాయించ యత్నించుచున్నాడు. అవి చెల్లవు

అబ్బరాజు రామకుబ్బారావు,
అడ్వొకేటు, తెనాలి

స్కూల్ కాజెస్ కోర్టు, మద్రాసు
దావా నెం. 2558/1952.

వాది: యస్. వి. మదాని,
ప్రతివాదులు: యం. నారాయణస్వామి మొదలియారు, యం మదాని, యం. ఈదాని, యూనాని ఫార్మసీ రైల్వే స్టేషను రోడ్డు, కావలి-గారికి రు. 212-9-3 ఉ రాబట్టుకొనుటకై మీమీద చేయబడిన పైదావా గా॥3-వ జడ్జి గారియెదుట విచారణ నిమిత్తం 23-7-52 తేదికి వాయిదా వేయబడి యున్న దని ఈ నోటీసు ద్వారా తెలిసికొన గోరిన మఘునది.

పి. వి బి. మణి,
వాది అడ్వొకేటు.

మిషనరీ

డీసెల్ ఇంజనులు అమ్మకమునకు: యం డబ్ల్యు యం. (జర్మనీతయారు) 8 నుండి 10 హెచ్. పి బోర్డా 10/15 హెచ్. పి. 20/30 హెచ్. పి. & 40/60 హెచ్. పి లారెంజి హరిజాంటల్ ఇంజనులు 7 హెచ్ పి (బెల్జియం తయారు) యా న్మార్ 4.6.8 & 10 హెచ్ పి. (జపాన్ తయారు) వివరము లకువ్రాయండి. రాబిన్ ఇండియా లిమిటెడ్, 320 లింగిచెట్టివీధి, మద్రాసు 1.

కావలెను

నమ్మకముగా, హుషారుగా పనిచేయగలవారు పెంకు రు 125/-ల వంపా విధముకొనుటకు కావలెను విద్యార్హతలవసరము. వెంటనే వ్రాయండి. శ్రీ ఏ. యస్. మహదేవశాస్త్రి, 8/8. ఏల్లారుగుడి వీధి. అంబత్తూరు, చెంగల్పట్టు జిల్లా.

కావలెను

నుస్థిరంగా స్టాపింపబడి (1948) ప్రఖ్యాతి చెందిన సిలికో వంధ్యత మద్రాసు లోపల్ ఆఫీసర్లు కావలెను రు 225/- జీతం: అలవెన్సులు, టి. ఏ. బోనస్ వగైరాలు యివ్వబడును. రు 350/-ల పెట్టుబడి అవసరము. Chitranjali Film P & D Co Ltd., 3/1 Madan Street, Calcutta 13"

కావలెను

1953 సంవత్సరము క్యాలెండర్లు - తొమ్మిదిగలవి. ఇతర రకములకు ఆర్డర్లు సంపాదించుటకు కమిషన్ పద్ధతిపై యేజంట్లు కావలెను. లాభకాటి సరుకులు. వివరములకు: Union Calendar Mfg. Co., 86, Bowbazar Street, Calcutta-12.

గొప్ప అదృష్టము మీదే

ఇరిమా కేంబ్రిడ్జి హైరు 1952
డ్రా 28-10-52 టిక్కెట్టు రు 14 మా.
రేస్ 29-10-52

పదిమంది కలిసి 4 వారములలో పాల్గొనుట కరవారి రేటుకు రు 1/- అదనము పైన లిస్టు 0-6-0 వెంటనే పోస్టు మణియార్డరు చేయుడు. టిక్కెట్టు పంపబడును. అర్. ఎస్. వాసన్, 72, లింగిచెట్టి వీధి, మద్రాసు - 1.

దక్షిణ రైల్వే.

మద్రాసు, పార్కు టౌన్‌లోని దక్షిణ రైల్వే - ఆఫీసులకు సంబంధించిన కొత్త జనరల్ ఆఫీసుల మొదటి, రెండవ ఫ్లోర్లలో లావెటరీ వసతులు ఏర్పాటు చేయుటకు టెండర్లు.

పైపనికి సీలువేసిన టెండర్లు మద్రాసు13, రాయపురం, దక్షిణరైల్వే, రీజియనల్ యింజనీరుగారి ఆఫీసులో 29-7-1952 తేది పగలు 12 గంటల వరకు డెలివరీ చేయబడుచున్నవి.

టెండర్లు నిర్ణీత ఫారములలో వుండవలెను. టెండరు ఫారము ఖరీదుక్రింద రు. 10/- లు (పది రూపాయలు మాత్రమే) మద్రాసు 3, సెంట్రల్ రీజెక్, రీజియనల్ అక్కౌంట్సు ఆఫీసరుకు చెల్లించి, పదరు రసీదును చూపించి రీజియనల్ ఇంజనీరువారివద్ద నుండి పొందవచ్చును. ఏ సందర్భములోను టెండరు ఫారము ఖరీదు వాపసు చేయబడదు.

టెండరు ఫారములు 28-7-1952 తేది పా. 3 గంటలవరకు జారీ చేయబడును.

టెండరుదార్లు తమ టెండర్లతో రాబడిపన్ను చెల్లుబడి సర్టిఫికెటును ఒరిజినలులో పంపవలెను.

మద్రాసు 3. సెంట్రల్ రీజియన్, రీజియనల్ అక్కౌంట్సు ఆఫీసరుకు ముందుగా రు 220/-ల బయానా సొమ్ము 28-7-1952 తేది పా. 3 గంటలలోగా చెల్లించవలెను.

పనియొక్క విలువ సుమారు రు. 11,000/-లు.

తిక్కువ టెండరును గాని మరి ఏ టెండరును గాని అంగీకరింపవలసిన బాధ్యత రీజియనల్ ఇంజనీరుగారికి లేదు

రేడియో

జూలై 14 సోమవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15 మద్రాసు (బి) వలె 7-30 మద్రాసు వలె 8 ఆంగ్లమున వార్తలు.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు మాటల పుట్టుపూర్వోత్తరాలు (ప్రసంగం, 1 మద్రాసు (బి) వలె. బృందగానం కేసరి ఉన్నత పాఠశాల విద్యార్థులు, 1-15 మద్రాసు (బి) వలె, 1-30 మద్రాసు (ఎ) వలె 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2 మద్రాసు (బి) వలె 2-15 హైస్కూళ్ళకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు ఆర్కిమిడీస్ (ప్రసంగం) గద్యకథ (శిశువాలవర్గ) వ్యాయామపాఠము.

సా॥ 5-30 శిష్టప్రభాకర కృష్ణమూర్తి శాస్త్రి (గాత్రం) 5-50 కందకుప్ప రామాంజు వీణ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణం 7 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం, గ్రహచారము (కథానిక) 7-30 సంగీత శిక్షణ 7-45 ఉపనిషత్సారము (ప్రసంగం) 8 కుందికుప్ప రామారావు వీణ 9 ఆంగ్లమున వార్తలు సెరములు శిక్షలు ఆంగ్ల (ప్రసంగం).

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం 7-15 తమిళమున వార్తలు 7-30 మేనక, సుశీల (జంట గాత్రములు) 8 ఆంగ్లమున వార్తలు.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం) 1 మహిళా మండలి (తమిళం) 1-30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వా॥ 1-50 గానమాలిక (రి); 2 తమిళమున వా॥ 2-10 మద్రాసు (బి) వలె, 2-15 హైస్కూలు విద్యార్థులకు. 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం) 4-30 పాశ్చాత్య సంగీతం (రి).

సా॥ 5-30 యస్. సుబ్రహ్మణ్యం: బాంజో; 5-50 ఆర్. ముక్త (గాత్రం 6 ఆంగ్లమున వా॥; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వా॥ (ఆంగ్లం) 6-20 ఎస్. సి. పార్థసారథి వీణ. 7 గీతమంజరి (రి); 7-15 తమిళమున వా॥ 7-30 మద్రాసు (బి) వలె; 7-45 మహమ్మద్ రఫీ (రి); 8 మద్రాసు (బి) వలె, 8-30 శిర్కాళి కె సదాశివంపిళ్లై (గాత్రం); 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీపాఠము (తమిళము) 9-30 మద్రాసు (బి) వలె; 10 నిసార్ హుస్సేన్‌ఖాన్ (రి).

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥; 7-15 శాకాచరిత్ర కీర్తనలు (రి) 7-30 మద్రాసు (ఎ) వలె.

మ॥ 12 కార్మికులు కార్యక్రమం; 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం. బృందగానం. కేసరీ ఉన్నతపాఠశాలా విద్యార్థులు; 1 గీతమాలిక (రి); 1-30 ఆంగ్లమున వా॥; 1-40 గానమంజరి (రి); 1-50 తెలుగున వా॥ 2 క్లారినెట్: లియయ విద్వాంసుడు; 2-15 మద్రాసు (ఎ) వలె; 4 ప్రాథమికపాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4-30 మద్రాసు (ఎ) వలె.

సా॥ 5-30 మద్రాసు (ఎ) వలె; 6-30 అరియకుడి రామానుజయ్యంగార్ (రి); 6-30 గ్రామస్థుల కార్యక్రమం మాడిపెంతో శృంగారము (జానపద గీతం); విశేషాలు; అడవిజంతు పులి మచ్చిక పులి (పరిచయం) ప్రకటనల ధరలు వాతావరణం; 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం గ్రహచారం. కథ. రచన: కె. శ్రీరామమూర్తి 7-30 జంత్రపమ్మేళనం (రి) 7-45 భరణకార్యంగళి (మళయాళ ప్రసంగము) 8 సుందరితిం పి; 8-30 మద్రాసు (ఎ) వలె; 9-15 ఎర్రని చీకటి (రూపకం). జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి, 9-30 వై. రాజగోపాలక్, వయులిన్, 10-0 గానమాలిక (రి).

హైదరాబాదు

ఉ॥ 7-0 తెలుగున వా॥ 7-15 బి. కె. రంగాచారి (గాత్రం), 7-45 డి పరోజ, 8-0 ఆంగ్లమున వా॥ 8-15 భజన, భవానీసింగ్ 8-25 ఖ్యాల్, భైరవి, క్వర్ బస్ హుస్సేన్, 8-40 బంసురా శంకరరావు, 8-50 గిత్ భవానీసింగ్, 9-0 ఉర్దూలో వా॥

మ॥ 12-30 శాస్త్రీయ సంగీత్ (రి) 12-50 మహారాష్ట్రమున వా॥ 1-0 నుహిళా సమాజము, ఆడది ఒంటరిగా (కథానిక), రచన: రుక్మిణీగోపాల్, డి. పరోజ (గాత్రం), ప్రేమ, కవి సమయాలు రూపకం, రచనకళా తపస్వి, 1-30 అంగ్లమున వా॥ 1-40 గీతమంజూష (రి), 1-50 తెలుగున వా॥

సా॥ 5-30 కన్నడమున కార్యక్రమం 6-0 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు, 6-10 బన్సూరీ, శంకరరావు, 6-25 ఖ్యాల్, భీమ్ పలాస్, కర్బన్ హుస్సేన్, 6-35 శ్రోతల ఉత్తరాలు, 6-45 గ్రామసీమ, పవ్వకావ్యపనం, బాటనైపు దృశ్యాలు, జ్యోతిష్యులు, 7-0 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ, క్లారినెట్, యల్. రాయన్న, ప్రేమ గీతాలు (రి), విశేషాలు, మార్కెట్ ధరలు వాతావరణం, 7-45 కన్నడమున వా॥ 8-0 ఉర్దూలో వా॥ 8-15 ఉర్దూలో ప్రసంగం, 8-30 బి. కె. రంగాచారి, 9-0 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 శ్రోతలు కోరినపాటలు (రి).

సహాయ గ్రామ ఆస్పత్రులు

మదరాసు, జూలై 10 : గుంటూరు జిల్లాలోని ఎల్లమంద, జూలకల్లు గ్రామాల్లో సహాయ దేశీయ వైద్య ఆస్పత్రులను ఏర్పాటు చేయుటకు మంజూరు చేసింది.

క్రీడారంగం:

ఐరిష్ టెన్నిస్ మెన్స్ డబుల్స్ ఫైనల్సులో నరేశ్ కుమార్

డబ్లిన్, జూలై 11 : ఇండియా టెన్నిస్ నంబర్ వన్ నరేశ్ కుమార్ ఈవేళ ఐరిష్‌లాన్ టెన్నిస్ చాంపియన్ షిప్ మెన్స్ డబుల్స్ పోటీలలో ఫైనల్సుకు వచ్చాడు. నరేశ్ కుమార్, ఐరిష్ ప్రతినిధి జి. పి. జాక్సన్‌కలిసి అమెరికన్ ప్రతినిధులయిన ఎస్ పి. పాట్స్, ఆర్. సి. హోగ్లాన్‌లని ఓడించారు (6-3, 4-6, 6-2)

నరేశ్ కుమార్ నిన్న మెన్స్ సింగిల్స్ ఫైనల్సుకుకూడా వచ్చాడు.

ఒలింపిక్ పోటీలకు ఇండియా మూడవజట్టు

కలకత్తా, జూలై 11 : ఒలింపిక్ పోటీలకు ఇండియా మూడవజట్టు 15 తేది 16 తేదీన బయలు దేరుతుందని తెలుస్తున్నది. ఇండియా సైకిల్ జట్టు హెల్సింకీ వెళ్లటానికి కావలసిన డబ్బు సేకరించడం జరుగుతున్నది అదిలభిస్తే సైకిల్ పందేలవాటికయినా జట్టు అక్కడికి చేరుతుంది.

ఒలింపిక్ సైనిక పోటీలలో ఇండియా పాల్గొన్నా పాల్గొనకపోయినా ఆగస్టు 23వ తేదీన లక్సెంబర్గ్‌లోనూ, 26వ తేదీన పారిస్‌లోనూ జరిగే ప్రపంచ సైకిల్ చాంపియన్ షిప్ పోటీలలో మాత్రం ఇండియా పాల్గొంటుందని ఇండియా ఒలింపిక్ ఎసోసియేషన్ కార్యదర్శి ఎస్. కె. చటర్జీ నేడు వెల్లడించారు.

సైకిల్ పోటీలకు అశోకకుమార్

రోడ్డుమీద సైకిల్ తొక్కే ప్రపంచపోటీలు ఆగస్టు 23వ లక్సెంబర్గ్‌లోనూ, ప్రత్యేకపు పందెపు బాటమీద జరిగే పోటీలు ఆగస్టు 26న పారిస్‌లోని ప్రిన్సెస్ పార్కులోనూ జరుగుతవి. ఇండియా జట్టులో ఆర్. కె. మెహ్రా (కాప్టెన్), ఎస్. సి. టైకాన్, ఎస్. చక్రవర్తి, టి. కె. పేర్ ఉంటారు.

ప్రఖ్యాత సైకిల్ చాంపియన్ జానకీబోసు, ప్రసిద్ధ సినిమానటుడు అశోక కుమార్ ప్రపంచ పోటీలలో ప్రొఫెషనల్స్ పోటీలలో పాల్గొంటారు.

ఇండియా డెర్బీషైర్ క్రికెట్ 'డ్రా'

చెస్టర్‌ఫీల్డ్, జూలై 11 : ఇండియా, డెర్బీషైర్‌ల మధ్య మొన్ని ప్రారంభమయిన మూడు రోజులఆట ఈవేళ వానమూలంగా డ్రా అయినది. లంచి వేళవరకూ ఆడిన ఇండియాజట్టు 3 వికెట్ల నష్టానికి 115 పరుగులు చేసింది, ఆ తరవాత వానవచ్చి ఆటను నిలిపివేసింది.

ఇండియాజట్టు అవసరాలను తీర్చటానికి ఇండియానుంచి మరి ముగ్గురు ప్రతినిధులను పంపాలని ఇండియన్ క్రికెట్ బోర్డు ఆలోచిస్తున్నదని ఇండియాలో పత్రికలు ప్రకటించినవార్తను తామ ధృవపరచలేనని జట్టు మేనేజర్ నుప్తా నేడు లండనులో తెలియజేశాడు. ఏదిజరిగినా కాప్టెన్ హజారేతో సంప్రదించినమీదటే జరుగుతుందనిఆయన అన్నాడు.

ప్రపంచవాలీ బాల్ పోటీకి ఇండియాజట్టు

కలకత్తా, జూలై 11: ఆగస్టు 7నుంచి 19 వ తేదీవరకూ మాస్కోలో జరగబోతున్న ప్రపంచవాలీ బాల్ చాంపియన్‌షిప్ పోటీలలో ఇండియాజట్టు పోటీచేసే నిమిత్తం వెళ్లటానికి భారత ప్రభుత్వం అనుమతించిందని భారత వాలీ బాల్ ఫెడరేషన్ కార్యదర్శి ఎస్. కె. బాసు నేడు ప్రకటించారు. పోటీదార్లలో ఇండియా పేరును తేర్చటానికి ఉన్న గడువును జూలై 31 వరకూ పెంచవలసిందని కోరుతూ భారత వాలీ బాల్ ఫెడరేషన్ మాస్కోలో పోటీనిర్వాహకులకు ప్రావిన్సులకు ఇంకా జవాబు రాలేదనీఅయితే అందులో చిక్కు ఏమీ ఉండదని తాను నమ్ముతున్నానని ఆయన తెలియజేశాడు. ఇండియా జట్టు ఎన్నిక జూలై 20 న జరుగుతుంది.

హైదరాబాద్ హాకీ ఫైనల్సు

హైదరాబాద్, జూలై 11: నేడు రైల్వే రిక్రియేషన్ క్లబ్బు గ్రౌండ్సులో జరిగిన సికింద్రాబాద్ రెండిషన్ ఛాలెంజ్ కప్ హాకీ టూర్నమెంటు ఫైనల్సులో బిటీ పోలీసు జట్టు డక్కన్ బ్లూస్ జట్టును ఓడించింది. (3-2) (స్వ వి)

పడవ వేగంరికార్డు

లండన్, జూలై 10 : యంత్రాలలో నడిచేచోట్ల పందేలలో ఇప్పటికి అమెరికా ప్రతినిధి స్థాపించినదే రికార్డుగా ఉన్నది. ఈవేగం గంటకు 160 మైళ్ళు 424 గజాల 1½ అడుగులు ఉన్నది. ప్రపంచ మోటారుకారు రికార్డును స్థాపించిన బ్రిటిషు వ్యక్తి జాన్ కాబ్ ఇప్పుడు జెట్ యంత్రంలో నడిచే స్పీడ్ బోటులో ఈ రికార్డును మించాలని ప్రయత్నిస్తున్నాడు. ఆగస్టు చివరలో ఇంగ్లీషు లేక్ డిస్ట్రిక్టులో ఉన్న విండర్ మియర్ సరస్సులో ఆయన ఈ ప్రయత్నం చేస్తాడు.

జాన్‌కాబ్ స్థాపించిన ప్రపంచ మోటారు కారు రికార్డు వేగం గంటకు 394 మైళ్ళ 704 గజాలు.

భారతీయ నౌకలద్వారా కోస్తా వ్యాపారం

పార్లమెంటులో రైల్వేల మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 9 : కోస్తా వాణిజ్యంలో 100 కి 93 పాళ్లు భారతీయనౌకల చేతులలో వున్నది. ఇప్పుడు భారతీ వ్యాపారనౌకా దళంలో 108 నావలు వున్నాయి అని రైల్వేశాఖ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు ప్రజాసభలో ప్రకటించారు 20 లక్షల టన్నులనావలు, దాదాపు 300 నావలు వున్నట్లయితే భారతీయులు రవాణా ఆయ్యేసరుకుల నన్నిటినీ, దూరదేశాలకున్నూ సమీపదేశాలకున్నూ రవాణా ఆయ్యే సరుకులలో సరసమైన భాగాన్ని భారతనావలే చేరవేయగలుగుతవని 'నౌకావాణిజ్య విధానోపసంఘం' అంచనా వేసింది అని శాస్త్రిగారు అన్నారు.

నెదర్లాండ్సులో పేయి రైల్వే వాగన్లకు ఆర్డరు

1951-52 సం॥ పు రైల్వే పునర్నిర్మాణ కార్యక్రమం సందర్భమున నెదర్లాండ్సులో ఒక పేయి మోటర్ గేజ వాగన్లకు ఆర్డరు యిచ్చాము. వీటి ఖరీదు 1,80,0000 రూపాయలు. రెండు వందలకుపైగా వాగన్లు యిందులకు అని ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీలాల్ బహదూర్ శాస్త్రి తెలిపారు. ఇతర దేశాల్లో వాగన్లు యింతకంటే చవకగా వున్నదనే సూచనను శాస్త్రిగారు నిరాకరించారు.

ఆహారపైర్లనుండి వ్యాపార పైర్లకు భూమిమార్పు

దేశం మొత్తంమీద 1950-53 సంవత్సరాల్లో ఆహారపైర్లనుండి జనపనార, ప్రతి. నూనెగింజలు మున్నగు ముఖ్య పైర్లకు 38 లక్షలఎకరాలకంటే తక్కువే మార్చబడినవి వ్యవసాయ శాఖ మంత్రి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు. ఏకీకృత ఆహారోత్పత్తి విధానం పందర్భమున ఈరెండు సంవత్సరాల్లో అవసరమైతే 37 లక్షల 80 ఎకరాల భూమిని ఆహారపైర్ల పొగనుండి జనపనార, ప్రతిపొగకు మరల్చ ప్రభుత్వంవారు సిద్ధంగా వుండిరి. నికరమైన అంచనాలు లేనప్పటికి 16 రాష్ట్రాల్లో ఈరెండు సంవత్సరాల్లో 17 లక్షల 40 వేల ఎకరాల ఆహారధాన్యాల పొగనుండి వ్యాపారపైర్ల పొగకు మరల్చబడినవని అంచనా వేశారు. దేశం మొత్తంమీద వ్యాపారపైర్లకు మార్చబడిన భూమి 38 లక్షల ఎకరాలకు చాలా తక్కువగానే వుంటుంది అని వ్యవసాయశాఖామంత్రి అన్నారు.

రాజకీయ సంఘాల్లో చేరే ఉద్యోగులపై చర్య

రాజకీయ పక్షాలు, సంఘాలలో సభ్యులుగా చేరేటటువంటి లేదా ఇట్టి రాజకీయ సంస్థల కార్యకలాపాల్లో పాల్గొనేటటువంటి ప్రభుత్వోద్యోగులు శిక్షణ చర్యకు అర్హులవుతారు. ముఖ్యంగా విద్రోహచర్యలలో పాల్గొన్నారని అధికారులు అనుమానించే ఉద్యోగులపై యిట్టిశిక్షణ చర్యతీసుకోవచ్చు. తప్పక తీసుకుంటారు అని హోంశాఖామంత్రి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు.

భూమి సేనలు

ఢిల్లీ, ప. బెంగాలు, బొంబాయి, వింధ్యప్రదేశ్, భోపాలు, అసాము మున్నగు 7 రాష్ట్రాలు ఇదివరకే భూమి సేనలను యేర్పరిచినవి. వ్యవసాయాభివృద్ధిలో ప్రజలకు శ్రద్ధకలిగించడానికి గాను ఈరాష్ట్రాలకు తోడు కొన్ని సంస్థలు గూడా ఇట్టిసేనలను యేర్పాటు చేయవలసిందిగా కోరబడినవి ఈభూమి సేనలో గ్రామాల అభివృద్ధిని క్రాంతిం చేవారు, వ్యవసాయ విస్తరణాభివృద్ధులలో ఉత్సాహం చూప సిద్ధంగావున్నవారు వుంటారు. అన్నితరగతులవారు ఈసేనలో చేర అర్హులై వుంటారు. అని ఆహార, వ్యవసాయశాఖామంత్రి పక్షమున సమాధానమిస్తూ, డిప్యూటీ మంత్రి కర్మార్కర్ అన్నారు.

గుంటూరు జిల్లా వైద్యాధికారి బంగాళాకు అగ్ని ప్రమాదం

గుంటూరు జూలై 10. విద్యుచ్ఛక్తి ప్రసార లోపంవల్ల నిన్న జిల్లావైద్యాధికారి బంగళాకు నిప్పు అంటుకున్నది. వెంటనే ఫైరు సర్వీసు లారి లువచ్చి మంటలు చల్లార్చినవి. అయినప్పటికి బంగాళాభాగము కొంత, కుర్చీలు బల్లలు మొదలగునవి కొన్ని, మంటలవల్ల తగులపడి పోయినవి. ఆఫీసు ఫైళ్లు కొన్ని కొన్ని కరెన్సీ నోట్లు కూడ తగులపడిపోయినవి. మొత్తం నష్టం సుమారు రూ. 1000 లు వుంటుందని తెలుస్తున్నది. (స్వ. వి)

బ్లాకు మార్కెట్ నేరానికి శిక్ష అప్పీలులో రద్దు

గుంటూరు జూలై 10 : డా॥ కె. కృష్ణమూర్తి గారిపై యిదివరలో మందులు బ్లాకు మార్కెట్టులో అమ్మినారనే నేరంక్రింద ఫస్టుక్లాసు మేజస్ట్రేటుగారు వేసిన శిక్షను నిన్న అప్పీలులో జిల్లా జడ్జిగారు కొట్టివేశారు.

చలనచిత్రాల ద్వారా విద్యాబోధన

ప్రైవేటు ఎక్జిబిటర్లకు ప్రభుత్వం అనుమతించదు

మదరాసు జూలై 12 :

విద్యామంత్రి డా॥ యం. వి. కృష్ణరావుగారు నిన్న సాయంత్రం కౌన్సిలులో శ్రీ జి. కృష్ణమూర్తిగారి ప్రశ్నకు సమాధానంగా సెకండరీ స్కూళ్లలో, కాలేజీలలో చలనచిత్రాలద్వారా విద్యాబోధన నిమిత్తం ప్రైవేటు ఎగ్జిబిటర్లు ఫిల్ములు ప్రదర్శించేందుకు 1952-53 సం॥లో రైసెన్సు యిచ్చే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదన్నారు. వెనుకటి వత్సరాలలో లైసెన్సులివ్వబడ్డ ఎగ్జిబిటర్లు ప్రొజెక్టర్లు మున్నగు పరికరాలను కొనే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తోందని కూడా వారు చెప్పారు.

ప్ర - ఆ పరికరాలను కొనకుండా యిప్పటికే ఆరు మాసాలుపైగా కాలయాపన జరిగిందని ఒకటి రెండు నెలలలో వాటిని కొనేట్టు ప్రభుత్వం హక్కు యివ్వగలదా?

స॥ - ఈ విషయము ఆలోచనలో నున్నదని యిదివరకే జవాబుచెప్పాను. దీని విషయమై ప్రభుత్వానికి పబ్లిక్ ఇన్‌స్ట్రక్షనకు ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నయి ఆ పరికరాలు యే స్థితిలో ఉన్నవనే సంగతిని పరిశీలించి వాటిని కొనాల్సి ఉంది. ఒకటి రెండు నెలలలో ఆ పని పూర్తిచేస్తామని వాగ్దానం చేయలేను.

జడ్జీల రిక్రూట్‌మెంటు

న్యాయవాదులను పరాపరిగా జిల్లా జడ్జీలుగా నియమించే ఆలోచన ఉన్నట్లు సంగతిని నిజమేనని ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు శ్రీ టి పురుషోత్తమ మొదల్యారుగారి ప్రశ్నకు బదులుగా చెప్పారు. అపద్ధతిలో ప్రస్తుతం ఒక ఖాళీని భర్తీచేయవలసి ఉన్నదని 1951, నవంబరు 9 వ తేదీని 1952 మార్చి 24 వ తేదీని దరఖాస్తులు కోరబడ్డాయని వచ్చిన దరఖాస్తులు హైకోర్టువారికి పంపి వారి సిఫార్సులు నిరీక్షింపబడుతున్నాయని కూడా ముఖ్యమంత్రిగారు అన్నారు.

షెడ్యూల్డు జాతులు వెనుకబడ్డజాతులవారి విషయంలో వయస్సు నిబంధనయేమైనా సడలించబడునా? ప్రభుత్వం ఎంచియున్నదాయనే ప్రశ్నకు సమాధానంగా 45 యేండ్ల వయస్సు పరిమితి అట్టివారికి వర్తించదని ముఖ్యమంత్రిగారు తెలిపారు. ఈ ఉద్యోగాల నియామకం పబ్లిక్ సర్వీసు కమిషను క్రిందరాదని కూడా చెప్పారు. ఇతరుల విషయంలో యీ వయస్సు పరిమితి ఎక్కువని ప్రభుత్వం అభిప్రాయపడుటలేదని ఆయన వేరొక ఉప ప్రశ్నకు బదులుగా చెప్పారు.

ప్రభుత్వోద్యోగాలకు నియామకాలు

మదరాసు పబ్లిక్ సర్వీసు కమిషనుకు ఏకకాలంలో ఎక్కువ పని జప్పచెప్పకుండా క్రమేణ ప్రభుత్వోద్యోగాలలో అన్నిటిని సాధ్యమైనంతవరకు అపుడపుడు కమిషనువారి అధికారము క్రింద తేవడం ప్రభుత్వం ఉద్దేశ్యమని ఆ విధానం అమలుపరచడం జరుగుచున్నదని ముఖ్యమంత్రిగారు శ్రీ పురుషోత్తమ మొదల్యారు ప్రశ్నకు బదులు చెప్పారు. రాజ్యాంగ చట్టం 320 ఆర్టికలు 3-వక్లాజు అనుసరించి గవర్నరు గారు నిబంధనలు తయారు చేశారని కూడా వారు అన్నారు. పబ్లిక్ సర్వీసు కమిషను అధీనంలోకి రావి ఉద్యోగాల పట్టికను సభవారి ఎదుట పెట్టారు.

రాష్ట్రంలో గ్రామ వైద్యశాలలు

రాష్ట్రంలో 316 పాశ్చాత్య వైద్యశాలలు 525 దేశీయ వైద్యశాలలను 24 జిల్లాబోర్డులు నిర్వహిస్తున్నాయని ఆరోగ్య శాఖామంత్రి శ్రీ ఏ. బి షెట్టిగారు ఒకప్రశ్నకు బదులుగా తెలిపారు.

ఈ గ్రామ వైద్యశాల ఉద్యోగాలను ఆకర్షణీచేసే విషయమునకు సంబంధించిన సమస్యలను ఆలోచించుటకు వైద్య వృత్తికి చెందిన వ్యక్తుల సమావేశం ఇకదానిని జరిపే ఉద్దేశ్యమున్నదని గ్రామ వైద్యశాలకు సబ్సిడి 1646 లో నే పెంచబడిందని దానిని కి రికి పెంచే ఆలోచనలేదని కూడా ఆయన గారు చెప్పారు.

విశ్వేశ్వరయ్య పథకం: గ్రామ పరిశ్రమలు

నెల్లూరులో సమావేశం

మదరాసు జూలై 10 : శ్రీ యం విశ్వేశ్వరయ్యగారి గ్రామపరిశ్రమల స్కీము క్రింద నెల్లూరు తాలూకాకు ఏర్పాటు చేయబడిన గ్రామ పరిశ్రమల సమన్వయ సంఘం పరిశ్రమల డైరక్టరు శ్రీ యం. టి. రాజుగారి అధ్యక్షతన జూలై 5 వ తేదీన నెల్లూరులో జరిగింది. పేజీరు, ఇందుకూరుపేట, మైపాడు విలేజి గ్రూపు కమిటీలు వారి వారి ప్రాంతాలలో వున్న కుటీర పరిశ్రమలు, చిన్న పరిశ్రమలు, లభించే ముడిపదార్థాలు, మొదలగు విషయ సేకరణ చేసి పరిశ్రమల అభివృద్ధి సూచనలు చేశాయి.

ఈ సూచనలను సమన్వయ సంఘం సమగ్రంగా పరిశీలించి కొన్ని మార్పులతో అంగీకరించింది. గ్రామ సంఘాల కృషికి, నిరాశములకు తోడు కొంత వరకు సాంకేతిక ఆర్థిక సహాయం చేయవలెనని సమన్వయ సంఘం ప్రభుత్వాన్ని కోరింది.

మైసూరు గ్రామాలలో క్షామనివారణ పనులు

అసెంబ్లీలో ముఖ్యమంత్రి హనుమంతయ్యగారి హామీ

(స్వకీయ విలేఖరి)

బెంగళూరు, జూలై 10 : ప్రాదేశిక, రాజకీయ కారణాలవల్ల ఇచ్చే పెన్షన్లను రద్దు చేయడానికి కొంతకాలం పడుతుందనీ, ఇది భారత రాజ్యాంగానికి విరుద్ధమనీ ముఖ్యమంత్రి కె. హనుమంతయ్య నేడు అసెంబ్లీలో అన్నారు.

వార సత్వంగా వచ్చే ప్రత్యేక హక్కులనూ, ముఖ్యంగా రాజకీయ పెన్షన్లనూ, రాజకుటుంబీకుల కిచ్చే భత్యాలనూ రద్దుచేయాలని సోషలిస్టు సభ్యుడు ఎస్. గోపాలగౌడ ప్రతిపాదించిన కోత తీర్మానం పై మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇంకా ఇల్లూ అన్నారు మహారాజా తోబుట్టువులిద్దరికీ నెలకు రూ 40/- చేలూ ఇవ్వడం వ్యక్తిగతంగా నాకు ఇష్టంలేదు. వారిద్దరూ కూడా ప్రివిపర్సులు పొందే రాకుమారులనే పెళ్ళాడారు కూడాను దేశంలో రాజకీయ, ఆర్థిక భద్రత ఉండాలని మనం కోరుతున్నప్పుడు ఇల్లాంటి అసమానత్వాన్ని పరిహాపించడం భారత రాజ్యాంగ ఉద్దేశానికీ, నిబంధనలకూ విరుద్ధమైనదానిని చేయడమే. అయితే కొందరు ఇంకా రాజకీయంగా బతికేవున్నారు. వారికి కష్టం కలిగే పని చెయ్యకూడదు అయితే సహృదయంతో ఒక ఒప్పందం ద్వారా లక్ష్యం సాధించడానికి ప్రయత్నిస్తాను.

తర్వాత ముఖ్యమంత్రి, తాము కమ్యూనిస్టు విప్లవ కారుడనీ, ఈవేళ విప్లవాత్మక చర్యలు జరుగుతున్నదనే అతే వారిని నిరసించారు. తాము కేవలం రాజ్యాంగానికి సేవకుల అన్నారు.

ఆపైన కోత తీర్మానం వాపసు తీసుకొనబడింది.

క్షామనివారణకు జాగ్రత

తమ కోత తీర్మానం, క్షామ నివారణ పద్దుక్రింద ప్రభుత్వం కోరిన మొత్తం మంజూరు చేసే విషయంలో ప్రతిపాదింప బడింది. క్షామ పరిస్థితినీ సహాయ కార్యకలాపాలనూ గురించి ముఖ్యమంత్రి ఇల్లా ప్రసంగించారు ముఖ్యమంత్రి క్షామ నివారణ నిధి నిరాంభిస్తున్నాము. ప్రజలంతా విరివిగా విరాళాభివ్యాంని అర్థిస్తున్నాను. వానలు కురవకపోతే ఏర్పడే క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనేందుకు తగిన చర్యలు ముందుగానే తీసుకొంటున్నాము. డిప్యూటీ కమిషనర్లు, శాసన సభ్యులు ఇతర ప్రజాహిత చింతకులతో కూడిన జిల్లా క్షామ నివారణ సంఘాలను ఏర్పాటు చేస్తాము. ఇవి ఆహార ధాన్యాలూ, పశుగ్రాసము సేకరించి కరువు ప్రాంతాలకు పంపుతాయి. క్షామ ప్రాంతాలలో తలపెట్టిన పనులను నిర్వహిస్తాము. కేంద్ర ప్రభుత్వానికి స్థితిగతులు తెలియచేసి తగు సహాయం పొందుతా

చోస్యాలు

అహమ్మదాబాద్, జూలై 11 ఆహారధాన్యాలమీదను, వస్త్రాలమీదను వున్న కంట్రోల్సుఅన్నీ 1953 వ సవరి మూసాంతానికల్లా ఎత్తివేయబడగలవని సుప్రసిద్ధ జ్యోతిష్కుడు గుజరాతీ మెహతా జోస్యం చెప్పాడు.

సెప్టెంబరు మాసాంతానికి కొరియాలో యుద్ధవిరమణ ఒడంబడిక కుదురుతుందనికూడ ఆయనజోస్యం చెప్పాడు

మదరాసు ధరలు

మదరాసు, జూలై 13,

బంగారం-పెండి వేలమెత్తానికి 1 గంటకు కనకము 1-కి ఎక్కువలోమ్మపేర్పాటుకుపోవుట రు 68 12-0 పెట్టాంగారు రూ॥ 91 10 0 మూడ బంగారు 88 8-0 వీరవెండి రూ॥ 100-8 (రెడి) 157 0-0 పెండి రూ॥ 1-1 1.10 6

వేరుశెనగ: (531 కు 1-8 ఎక్కువకొని గిరాకీగల పెషన్ - పేర్పాటుకుపోవుట)

కొత్తవరకు	రు	132-135
వేరుశెనగపప్పు ఎక్కువెంట్ బలో		
(500 కా) రెడి	రు	28-0-0
పెంటాయ కూపె (37%)	కొనుట	గం
అంబుమార్కు	రు	29 8-9
పం ఎస్ (ఫ్రాంక్ కల్పా)	రు	29-8-9
పి	రు	29-0-9
పి. ఎస్. ఎల్ (ఫ్రాంక్)	రు	29-8-9
ఆముదం		
500 కాయల గం కాయల ఒకటి		3 0-0-0
తమిళనాడు	రు	
కరకపాడుపేట		
పందదార్		
స్టాక్		93 95

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూలై 12: నేటి మధ్యాహ్నం 2 గంటలకు బొంబాయి పండి బంగారు మార్కెట్ ధరలు పండి (100తు) రు 157-4-0 బంగారం తులం 1-కి రు 89-8-0 వెండి 62-8-0.

కలకత్తాధరలు 156-12-0,90-6-0 వెండి 62-14-0

హైద్రాబాద్ మార్కెట్ ధరలు

(సప్లయిదారు సుబ్బా బుచ్చయ్య గారి వంక చేశం)

హైద్రాబాద్, జూలై 12

బంగారం తు 1-కి	103-0-0
వెండి 100 తు.	180-0-0
పసుపు పల్లా	35-50
పెసలు	68-0-0 65-0-0
కందులు	58-0-0, 59-0-0
మినుములు	66-0-0 69-0-0
బంకెలు	60-0-0, 61-8-0
ఉలవలు	32-32-8-0
కందిపప్పు పెద్దది,	80-0-0
కందిపప్పు చిన్నది	76-0-0
పెసరపప్పు	90-90
మినప పప్పు	95-0-0
వేరుశెనగపప్పు	79-80-0-0
ఆముదాలు	70-12-0 71-1-0
చింతపండు	39-48-8-0
మిర్చి	84-0-0, 135-0-0
కుసుమలు	47-0-0 48-0-0
ధనియాలు	12-4-0
ఆవాలు	18-0-0
ఉల్లిగడ్డలు	23-0-0 25-0-0
నువ్వులు	84-109

నోటీసు

నర్సారావుపేటలో వున్న శ్రీ శ్రీరామాంజనేయ లిక్విడ్ కంపెనీతో గుంటూరుకాపురస్తుడు పువ్వాడ సాంబయ్య అను ఆయనకు ఎట్టి సంబంధమున్నులేదు ఆయనకు ఎట్టి పైకం యిచ్చినను మా కంపెనీ వారికి ఎట్టి సంబంధములేదని తెలుసుకొనేది పబరు లాటరీ 27-7-52 తేదిన తప్పక నర్సారావుపేటలో జరుపబడును

నర్సారావుపేట (సం) G శ్రీరాములు
10-7-52 (సం) K వాగీశ్వరరావు

నోటీసు

గవర్నమెంటు ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు

మద్రాసు ఎలెక్ట్రిసిటీ సిస్టమ్

మైలాపూరు, మాంబళంలోని ఆఫీసులు దిగువ వివరించిన ప్రకారము వారములో మూడు దినములు మాత్రమే పని చేయును ఈ పద్ధతి వెంటనే అమల్లోకి వచ్చును

మైలాపూరు పే ఆఫీసు

సోమ, మంగళ, బుధవారములు
ఉ 7-30 నుండి మ. 12-30 ల వరకు

మాంబళం పే ఆఫీసు

గురు, శుక్ర శనివారములు
ఉ 7-30 నుండి మ 12-30 ల వరకు

ఎలెక్ట్రిసిటీ కస్టమర్లు పై మార్పును గమనించగోరడమైనది

యం బి కిందస్వామి,
సూపరింటెండింగ ఇంజనీరు/
డిస్ట్రిబ్యూషన్,
మద్రాసు ఎలెక్ట్రిసిటీ సిస్టమ్

మద్రాసు కార్పొరేషను

నోటీసు

పెరంబూరు, డీకాస్టర్సు రోడ్డవద్ద ప్రహారీ గోడ నొకదానిని కట్టుటకు గాను సీలువేసిన టెండర్లు నిర్ణయించిన భారములో 22-7-1952 తేది సాయంత్రము 8 గంటలవరకు రిప్పన్ బిల్డింగ్సులోని తమ ఆఫీసువంగు మద్రాసు కార్పొరేషను కమిషనరు గారి చేదాఖలు చేసికొనబడును ప్రతి టెండరు వెంట కార్పొరేషను ఖజానాలో బహుమానాకింద రు 175/-లు చెల్లించిన రశీదును జతపర్చి పంపుకొనవలెను కంట్రాక్టు డాక్యుమెంటులో నున్న టెండరు స్పెసిఫికేషను కాపీలు గల పెట్టు 1-కి రు 8/-లు వంతున రొకముగా చెల్లించి, రిప్పన్ బిల్డింగ్సులోని ఇంజనీరు ఆఫీసు ద్వారా పొందవచ్చును.

రిప్పన్ బిల్డింగ్సు, 11-7-1952 } సి నరసింహం, కమిషనరు,

'కమ్యూనిస్టులు స్థిరంగా శాంతియుత కార్యకలాపాలకు కట్టుబడి వుండాలి'

అది జరగనంతవరకూ పోలీసుశాఖ వ్యయం తగ్గింపు అసాధ్యమని రాజాజీ

బడ్జెట్ పై కౌన్సిల్ చర్చకు జవాబు

మద్రాసు, జులై 12 "నా హృదయానికి మనస్సుకు నచ్చేటట్లు చెప్పదలచుకుంటే ప్రతిపక్షనాయకుడు మృదువైన భాష, హుందా అయిన భాష ఉపయోగించి వుండివలసింది" అని ముఖ్యమంత్రి శ్రీ సి రాజగోపాలాచారి కవున్సిల్లో ఏడురోజులపాటు జరిగిన బడ్జెటు చర్చకు నిన్న సాయంత్రం సమాధానం ఇస్తూ చెప్పారు

శ్రీ ఆదిత్యన్: అల్లాఅవటం పార్లమెంటరీ సంప్రదాయంకాదు

ముఖ్యమంత్రి పార్లమెంటరీ అవుతాకాదా అనేదికాదు ఒకరి కొకరిని నచ్చజెప్పటం.

ఈ రాష్ట్రి ముఖ్యమంత్రిఅవటంలో నా దురదృష్టం ఇంత అంగ అని చెప్పవలసికాదు అందుకు ఎవరికరుణ కోరటంలేదు ఫలితాన్ని మాత్రం చిత్రిస్తున్నాను అవతల పక్షంనుండి ఇటువంటి ప్రసంగం వినవలసిన దురదృష్టం పట్టినందుకు విచారపడుతున్నాను చర్చకు హుందా వుండాలి అప్రియమైనా సత్యాన్ని చెపితే ఫరవాలేదు దానికి ఒక హద్దూ పద్దూ వుంది ప్రతిపక్షనాయకునికి ఏమితిప్పు జరిగిందో తెలియదు. తెలిస్తే చేసినవారు కాదు

నేను ఆక్షేపిస్తున్న విషయంకూడ వారికి తెలియదు ఆయన తినపత్రికలో వ్రాసినట్లుగ నేమాట్లాడుతున్నారు. రెండు హోదాలున్నప్పుడు దేని కది కేటాయింపుగ వ్యవహరించాలి ప్రతిపక్షనాయకుని హోదా చాలఘనమైంది బాధ్యతతో కూడింది

ఆదిత్యన్ బాధ్యత రహితమనటం మర్యాదగలేదు

సైర్కస్ బాధ్యతా రహితమైతే నేను వివారిస్తాను

ఆదిత్యన్ ప్రవర్తనగూర్చి విమర్శించటం తప్ప ముఖ్యమంత్రి ఆరోపణ చేశారు అసెంబ్లీ నిబంధనలు ననుసరించి ముఖ్యమంత్రి ఆరోపణ చేయటంలో సరదర్శకుడ్డిలేదు.

ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి అయినందువలన పంక్రమించిన దురదృష్టాలలో ఇదిఒకటి. అనేక ప్రతిపక్ష ఉపన్యాసాలు విన్నాను ఒక్కొక్కప్పుడు తీవ్రమైన విమర్శను వినవలసి కూడ వస్తూంటుంది. అయితే ఇప్పుడు విన్న ఉపన్యాసం లాంటివి కర్కశకోరంగా వుంటుంది ఏమైనా ఇది ఆదిత్యన్‌కు అలవాటువల్ల వచ్చిన దోషం. అసలు విషయానికి వస్తాను అధికారం అప్పగించి తనని ముఖ్యమంత్రిగచేస్తే, తిక్కుల జీతగాండ్ర జీతాలను పెంచుతానని ఆదిత్యన్ అంటున్నారు, అంతేగాదు నేను రాజీనామా ఇవ్వగానే తాను ముఖ్యమంత్రిఅయితే దేశంలో నిరుద్యోగం ఉండదని కూడ ఆదిత్యన్ అంటున్నారు

"ప్రతివారికి ఉద్యోగం, మంచి జీతం ఉంటుంది ఆహారస్థితి బాగుపడిపోతుంది కంట్రోళ్ళు స్వేచ్ఛ జంటగ వుంటాయి ధరలపై కంట్రోలు వుంటుంది కంట్రోలులేనందువలన ధరలు చౌకగ వుంటాయి. ఇదంతా జరగుతుంది మనిషి దేనినైనా మరచిపోవచ్చును ప్రజలు ఎంతవరకు వమ్ముతారనేది గమనించాలి

"ప్రగల్భాలుచేయటం వేరేక ప్రగల్భాలు ఎంతవరకు చెల్లుపాటు అవుతాయనేది గమనించాలి జీతాలు తక్కువ వస్తున్నామని, ఉద్యోగం చూపించలేక పోతున్నామనే ఆరోపణలు ఎంతవరకు నిజమో పరిశీలించాలి ఇవి సరియైన ఆరోపణలే చేయవలసినంత చేయలేదని అంగీకరిస్తున్నాను

నేను, నాపార్టీ, కాంగ్రెసు ఎంగుకు బాధపడుతోంది. మేము దేశం బీదదన ప్రజలు దుస్థితిలో వున్నారని అంగీకరించుటయే దీనికి కారణం వాస్తవం తెలిపిన ఆరోపణకాబాలుడు ఈ కష్టాలను తొలగించుటకు కృషి చేస్తున్నాం ఎవను దీనిని తొలగించగలరనేది ప్రశ్న దీనికి జవాబు ఎప్పటికప్పుడు ఓటర్లుఇస్తారు బడ్జెటు చర్చలో దీనికి సమాధానం రాదు ఏది న్యాయమో ఏమిచేయాలో ఆలోచించాలి ఈ ఆరోపణలను నేను ఆరోపణలుగ పరిగణించను ఇవి ఎందుకు చేయబడ్డాయో వాకు తెలుసును మాకుజీతం తక్కువ పెంచుట అవసరం ప్రతివానికి చెప్పటం ఆదిత్యన్ వారి స్నేహితులకు పని ఎప్పుడూ అందరినీ అసంతృప్తిలో వుంచటం వారిఎత్తు అందువలన ప్రజలకు మేలుజరగదు. అధికారంలోవున్న ప్రభుత్వానికి కష్టం కలిగించటం వారిఉద్దేశ్యం జీతాలు పెంచాలని, ఖర్చు పెరగాలని ఒకవైపు తగ్గాలని మరొకవైపు అంటూవుంటారు గవర్నరు సిబ్బందివలన అనవసరంగా ఖర్చు అవుతోందని తెలివిగల పాయింటు చెప్పామని ఆదిత్యన్ అనుకున్నారు గవర్నరుగారు పై అయ్యే ఖర్చుసంతను పంచినా ప్రజలస్థితిలో ఏమైనా మార్పువుంటుందా? మనసిక సంతృప్తితప్ప మానసిక సంతుష్టిని కాదు

వారు కోరేది,

అందరికి ఉద్యోగం, జీవనమునకు సరిపోయే జీతాలు పరిపోవాలంటే ఈ బడ్జెటుకు పదిరెట్లయినా చాలదు అందుకు అదాయ మార్గాలు చూచుకోవాలి

జీతాలను పెంచాలనే విషయాన్ని ఎవరూకాదనరు పెంచవలసిందే పనికి లక్ష్యం వుండకూడదనను జీవ్యవహారాలలో మనం కార్యశూరులుగ వర్తరించాలి పేపర్లలో చదవ బాగుగ వ్రాయటం, చిత్రించటం తేలికైనపనే నేనూ నాచిన్నతనంలో ఇవన్నీ చేసినవాడినే అని ఎంతవరకు ప్రయోజనమో ఆలోచించాలి

గవర్నరు సిబ్బంది

గవర్నరు సిబ్బంది గూర్చి చర్చ జరిగింది ఇదికొత్తగాదు మదరాసులో నేగాదు జరిగింది దేశానికంతకు సంబంధించిన విషయం గవర్నరు వుండాలా, అక్కర లేదా అనేవి వేరే విషయం. వుందవలదుకుంటే తగిన స్థానంలో వుండాలి ఈ విషయాలన్నీ రాజ్యాంగ పరిషత్‌లో చర్చించబడ్డాయి కొన్ని ఉద్యోగాలు వుండకతప్పదు అసెంబ్లీని సమాధేక పరచేందుకు ఒకవ్యక్తి వుండాలికదా ఈపనులను ఎవరో ఒకరు నిర్వహించాలికదా పోలీసు కాన్‌స్టబుల్‌ను గవర్నరుగా వ్యవహరించమనటానికి అదిజరిగేపని కాదు ఆదిత్యన్ చొక్కా లేకుండా కోటు కోటు లేకుండా టోపీ, టై వేసుకుంటాడా? వేసుకున్నా బాగుంటుందా ఏది ఎల్లా వుండాలో అల్లా వుండాలి అంకెలు చూపించి గవర్నరు పదవిని నిరసించి ప్రయోజనంలేదు గవర్నరులేని దేశాలువున్నాయి అయితే అవి చిన్నది మన వ్యవస్థను నిలపెట్టుటకు ఒకరకమైన, కొంత ప్రమాణంలో సిబ్బంది వుండకతప్పదు అయినా ఇది ఇండియా అంతకు వర్తించేవిషయం

"కాంగ్రెసును చంపటం కమ్యూనిస్టుల లక్ష్యం అందుకు వారు యుడిఎఫ్ లో చేరారు జీతాలతోసమేమాట్లాడుతున్నాం అంటూ అరాచకగూర్చి మనం నోరెత్తగూడదు. కానివారుమాత్రం చప్రాసీలద్దకు నాన్‌గెజిటెడ్ ఉద్యోగిలద్దకు వెళ్లి నీకు జీతం ఎక్కువ అక్కరలేదా అని కొనసి వుంటే తిమర్ని బలపరచమంటారు చప్రాసీలు, చిన్న ఉద్యోగులారా "ఆదిత్యన్ నమ్మకతే నాశనంఅయిపోతారు"అని హెచ్చరిస్తున్నాను ఇవన్నీ ప్రగల్భాలు పార్లమెంటరీ భాష నేవాడుతున్నానమకుంటా.

ఎవరినీ నొప్పించటం నాకు ఇష్టం వుండదు అదివా పార్లమెంటరీప్రాక్టీసు ఇంకా అనేక విషయాలకు బదులు చెప్పవలసివుంది గవర్నరు సిబ్బంది వుండకతప్పదు అనేదానికి ఒకవిధానం వుందనుకుంటాను ఇదివరకు ఎవరు

గంటల పంచాంగం

పందవ సంవత్సర ఆషాఢ బహు సప్తమి
1952 సం॥ జూలై 13 ఆదివారం
ఆ॥ సప్తమి రా 9-48 ఉ భా ప 12-27
వర్జ్యం రా 12-18 ల 1-47 కు
బహు అష్టమి జూలై 14 సోమవారం
పో॥ అష్టమి రా 8-49 కి ప 12-0
వర్జ్యంలేదు

ఆంధ్రపత్రిక

ఒడలేయని యొనరించిన పరవర
యాప్రియమగ తన భువనమున కగు జా
తీరులకు నవిసేయునికి పరరాయణమ
పరమధర్మపరమము కైలాస్ (మహాభారతము)

పందవ సం॥ ఆషాఢ బహు సప్తమి
ఆదివారం

రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి

నవంబరు మాసంలో జరుగనున్న అమెరికా అధ్యక్షుని ఎన్నికకు రిపబ్లికన్‌పార్టీ ఐసెన్‌హోవర్‌ను అభ్యర్థిగా ఎన్నుకున్నది రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వానికి తీవ్రమైన పోటీ జరిగింది. సెనెట్ సభ్యుడు టాఫ్ట్ రిపబ్లికన్‌పార్టీ కమిటీలపై తనకు గల ప్రాబల్యాన్ని వినియోగించి ఐసెన్‌హోవర్‌ను త్రోసివేయడానికి విశ్వ ప్రయత్నం చేశారు. ఒక దశలో రిపబ్లికన్ పార్టీ ఐసెన్‌హోవర్‌ను త్రోసివేసి సెనెటర్ టాఫ్ట్‌ను అభ్యర్థుడవడానికి పార్టీ అభ్యర్థిగా ఎన్నుకోగలదనే అభిప్రాయం ప్రబలంగా వుంది. ఇప్పటికి ఇరవై సంవత్సరాలుగా రిపబ్లికన్‌పార్టీ అధ్యక్షుపదవికి పోటీచేసి పరాజయం పొందుతూవుంది అమెరికా మాజీ అధ్యక్షుడు హూవర్ రిపబ్లికన్ పార్టీ సమ్మేళనంలో ప్రసంగిస్తూ అధ్యక్షుని ఎన్నికలో రిపబ్లికన్‌పార్టీ ఈసారయినా విజయంసాధించలేకపోతే ఎన్నటికీ విజయాన్ని సాధించలేదని హెచ్చరించారు రిపబ్లికన్‌పార్టీ ప్రతినిధులు ఎక్కువమంది సెనెటర్ టాఫ్ట్‌కు అనుకూలంగా వున్నా అసలు పోటీలో సెనెటర్ టాఫ్ట్‌కుగాక ఐసెన్‌హోవర్‌కే విజయావకాశాలు హెచ్చుగా వున్నవని పార్టీ ప్రముఖులు భావించినందువల్లనే చికాగో సభవారు ఐసెన్‌హోవర్‌ను ఎన్నుకున్నారు.

డెమోక్రాటిక్ పార్టీ వారిప్పటి కింకా తమ అభ్యర్థిని ఎన్నుకోలేదు హారిమన్, స్టీవెన్సన్‌ల మధ్య తీవ్రంగా పోటీ వుండేటట్లు కన్పిస్తుంది డెమోక్రాటిక్ పార్టీలో అధ్యక్షుడభ్యర్థి విషయమై రాజీ కుదరని పక్షంలో తిరిగి ట్రూమన్ ఎన్నికకు నిలబడవచ్చునని ఇప్పటికీ కొందరు ఆశిస్తున్నారు డెమోక్రాటిక్‌పార్టీ అభ్యర్థి ఎవరైనా, అమెరికా ప్రజలు ఈసారి తమ అధ్యక్షుని ఎన్నుకోవడంలో ఏమాత్రం పొరపాటు చేసినప్పటికీ ఆ పొరపాటు ఫలితాలను యావత్ప్రపంచమూ అనుభవించవలసి వుంటుంది. వైదేశిక వ్యవహారాల్లో డెమోక్రాటిక్-రిపబ్లికన్‌పార్టీలకు ఆటే భేదం లేకపోయినా దేశాంగ వ్యవహారాల్లో రిపబ్లికన్‌పార్టీ ఇప్పటి ప్రభుత్వ విధానాన్ని పూర్తిగా మార్చివేయడం తథ్యం దేశాంగ విధానంలో మార్పు వచ్చినప్పుడు ఆ విధమైన మార్పులు విదేశాంగ విధానంలోనూ రాక తప్పదు

అయితే రిపబ్లికన్ పార్టీ అభ్యర్థులలో సెనెటర్ టాఫ్ట్ కంటే ఐసెన్‌హోవర్ కొంత వరకు మెరుగు కావచ్చునుగాని రిపబ్లికన్‌పార్టీ అధికారంలోకి రావాలా డెమోక్రాటిక్‌పార్టీ అధికారంలోకి రావాలా అన్న ప్రశ్న ఏర్పడినప్పుడు ప్రజాస్వామికవాదులందరూ డెమోక్రాటిక్ పార్టీయే తిరిగి అధికారంలోకి రావడం వాంఛనీయమని భావిస్తున్నారు

రిపబ్లికన్‌పార్టీ టాఫ్ట్ అభ్యర్థిత్వాన్ని నిరాకరించి ఎసెన్‌హోవర్‌ను ఎన్నుకోవడం కొంతకు కొంత నయం. కాని డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి ఎవరో నిర్ణయమయ్యేవరకూ అంతిమ ఫలితంఎలావుంటుందో చెప్పడం కష్టం అధ్యక్ష పోటీ నుండి టాఫ్ట్ నిర్గమించడంతో అమెరికా రాజకీయ రంగంలో "మెకార్థరిజం"కు పూర్తి పరాజయం కల్గింది ఈ పరివర్తన అమెరికాకూ, యావత్ప్రపంచానికికూడా శుభసూచకమనడానికి సందేహం లేదు

కొరియా యుద్ధ ఖైదీల పరిస్థితి పరిశీలన

అమెరికా ప్రతిపాదనపట్ల స్వీడెన్ వైఖరి

స్టాక్‌హోల్మ్, జూలై 11 అమెరికా నియమించాలని అనుకుంటున్న యుద్ధ ఖైదీల విచారణ సంఘంలో ఇండియా ఇండోనీసియా, పాకిస్థాన్ పాల్గొంటే నేతామా పాల్గొంటామనీ, లేకపోతే లేదనీ స్వీడెన్ అన్నట్లుగా ఈ మధ్య బయలుదేరిన వదంతులు నిరాధారాలనీ విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు చెల్లడిచేశారు. అసలు అమెరికా ప్రభుత్వము అధికారరీత్యా తమతో విషయమై ఎట్టి ప్రతిపాదన గాని అందజేసి ఉండలేదనీ, కాకపోయినా కమిషన్‌లో పాల్గొనడానికి మాత్ర ప్రాయంగా తాము యిదివరకే అంగీకారం చెలిబుచ్చివున్నామనీ ఆయన వివరించారు

మధ్య భారత్ ఉప ఎన్నికల్లో కాంగ్రెసు ఓటమి. నెహ్రూ ఆదేశం

ఇండోర్, జూలై 11 మధ్యభారత్‌లో గ్వాలియర్-శివపురి, మందార్ నియోజక వర్గాలలో ఇటీవల జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులు ఓడిపోవడానికి గల కారణాలూ, అందువల్ల కలిగిన విపర్యయాలను గురించి విచారించి పరివరంగా నివేదిక తయారుచేయవలసిందని కాంగ్రెసు అధ్యక్షుడు పండిట్ నెహ్రూ జగన్నాథ్‌జీకి ఆదేశించారు.

భూ సంస్కరణలు: శ్రీ నందా అభిప్రాయం

(1-వ పేజీ తరువాయి)

మిచ్చారు పరిహారం రేటు ఆయా రాష్ట్రాల స్థితిగతులనుబట్టి వుంటాయనీ వాటిని ఆయా ప్రభుత్వాలే నిర్ణయిస్తాయనీకూడా నందా అన్నారు ఈ గోష్ఠిలో ప్లానింగ్ కమిషన్ సభ్యుడు ఆర్ కె పాటిల్ కూడా పాల్గొన్నారు.

నందా 14, 15 తేదీలలో తుంగభద్రా ప్రాజెక్టును చూడబోతారు 18-వ సూర్యాపేటలో భూమితనిఖా బాంకును ప్రారంభిస్తారు

శాసనసభ కాంగ్రెసుపార్టీ చర్చ

నందాతో సంప్రతింపుల పర్యవసానంగా కాలువారీ చిట్టానికి చెయడానికి ఉద్దేశించిన సవరణలను పరిశీలించడానికి శాసనసభ కాంగ్రెసు పార్టీ నేడు సమావేశమైంది ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ ఈ సమావేశంలో ప్రత్యేకాహ్వానంపై పాల్గొన్నారు

కమ్యూనిటీ ప్రాజెక్టుల ఏర్పాటు

ఈ రాష్ట్రంలో తుంగభద్రా ప్రాంతంలో ఒకటి, నిజాంసాగర్ ప్రాంతంలో ఒకటి కమ్యూనిటీ ప్రాజెక్టులను ఏర్పాటు చేయబోతున్నటు అభివృద్ధి కమిషనరు జహీర్ అహమ్మద్ నేడు ప్రకటించారు. అభివృద్ధి కేంద్రమును ములుగుతాలూకా రామప్ప లక్కవరంలో ఏర్పాటు చేస్తారు మరాఠ్వాడాలో ఒక ప్రాజెక్టు ఏర్పాటుచేదామని ప్రభుత్వం అనుకొన్నది కాని భారత ప్రభుత్వం విధించిన షరతులకు అనుగుణమైన పరిస్థితులు ప్రస్తుతం అక్కడ లేనందున అది సాధ్యంకాలేదు ప్రస్తుతం ఇరిగేషన్ సౌకర్యాలుండి, మంచి ఫలితాలు కలగగల ప్రదేశాలలో నే వీటిని ప్రారంభించాల్సి వచ్చింది మరికొన్ని ప్రాజెక్టులు ఏర్పాటుచేసే అవకాశం కలిగినప్పుడు ఉస్మానాబాద్ జిల్లా ఖాసాపూర్, భీర్ జిల్లా బెండ్సు రాలలో ఏర్పాటు చేస్తాము. అని అహ్మద్ ప్రకటించారు.

'బొంబై అమ్మకంపన్నునుంచి ప్రస్తుతం పత్తి మినహాయించాలి'

సెంట్రల్ కాటన్ కమిటీ కోరిక: నగరంలో మోటార్ల సమ్మె

బొంబాయి జూలై 11. ముడిపత్తిని రైతులు అమ్మేటప్పుడు దాని ధరలో 1%ను అమ్మకపు పన్నుగా వసూలు చేయాలని బొంబాయి ప్రభుత్వం తలపెట్టిన ప్రతిపాదనను ప్రస్తుతానికి విరమించుకోవలసిందని ఇండియన్ సెంట్రల్ కాటన్ కమిటీ నేడు సూచించింది అవసరమయితే ఈ వ్యవహారంలో జోక్యం కలిగించుకోవాలని ఈ కమిటీ భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తున్నది మిగిలిన రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అత్యావసర పదార్థమయిన ముడిపత్తిమీద అమ్మకం పన్ను విధించాలని ఈ కమిటీ విజ్ఞప్తి చేసింది

భారత ప్రభుత్వ వ్యవసాయశాఖ సహాయ కార్యదర్శి సర్దార్ దాతార్ సింగ్ సమావేశానికి అధ్యక్షతవహించారు. భారత టెక్స్‌టైల్ కమిషనర్ స్వామినాథన్, కాటన్ డైరెక్టర్ దర్యాల్, భారత వాణిజ్య ఫెడరేషన్ అధ్యక్షుడు పరిరాయ ముదలైనవారు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

బొంబాయి ప్రభుత్వం పత్తిమీద రైతుల దగ్గర వసూలు చేస్తున్న ఈ 1% నే కాక, ఎన్నిసార్లు చేతులుమారితే అన్ని సార్లు పన్నులు వసూలు చేయ ప్రతిపాదించింది.

అవసర వస్తువులపై రాష్ట్రాలు పన్ను వేయరాదు

పత్తిని ఈ ప్రతిపాదన నుంచి మినహాయించటానికి సెంట్రల్ కమిటీ ఈ కింది కారణాలను ఉదహరిస్తున్నది. (1) ఈ పన్ను బొంబాయిలోనూ, దేశం అంతటిలోనూ ఉన్న పత్తిరైతులకు దెబ్బకొడుతోంది (2) గడ్డల మీదే ఇప్పుడు అమ్మకం పన్ను ఉన్నది పత్తిమీద వేయటమంటే ఒక వస్తువుమీద రెండుసార్లు పన్నులు వేయటమవుతుంది (3) పత్తి అన్నది ప్రజల అత్యవసర వస్తువులలో ఒకటి అని ఇప్పుడు పార్లమెంటు చర్చించే ఒక బిల్లులో చెప్పబడ్డది కాబట్టి రాజ్యాంగాన్ననుసరించి రాష్ట్రాలు దానిమీద పన్నులు వేసే ప్రతిపాదనలను వాయిదా వేసుకోవాలి

మోటార్ల పన్నుకు నిరసనగా సమ్మె

బొంబాయి, జూలై 11. మోటారు బండ్లపై పన్నును పెంచాలని బొంబాయి ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు నిరసనగా నేడు బొంబాయి నగరంలో 2500 టాక్సీలు, 8 వేల లారీలు సమ్మెచేసినవి. ఈ పన్ను పెంపకం వల్ల పన్ను రెండు రెట్లనుంచి పదిరెట్ల వరకూ పెరుగుతోందని మోటారు రవాణా నిర్వాహకుల సంఘం నేడు ప్రకటించింది. ప్రభుత్వం మరుకు పన్ను హెచ్చింపు నాంతికార్లకు 40% బాడుగ కార్లకు 100% మాత్రమే పెరుగుతుందనీ వాదిస్తున్నది

ఈ సమ్మెకు పాక్షికంగా అనేక వాణిజ్య సంస్థలు తమ నాంతలారీలను కూడా ఈనాడే నిలిపివేసినవి

జులై 14న నిరోధోద్యమం

బొంబాయి ప్రభుత్వం ప్రతిపాదించిన పన్నులకు నిరసనగా జులై 14న రాష్ట్రమంతటా ప్రదర్శనలు, ఊరేగింపులతో నిరోధోద్యమాన్ని ప్రారంభించబోతున్నట్లు బొంబాయి రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నేడు ప్రకటించింది ఇందులో పెజెంట్స్ వర్కర్స్, కిసాన్ కాంగార్, వామపక్ష సోషలిస్టు పార్టీలు తేరుతవి.

బహు పర్యాయ అమ్మకపు పన్ను పద్ధతిని రద్దు చేయించే నిమిత్తం అందోళన సాగించటానికి భారతి వర్తకుల సంఘం తీర్మానించింది

కొత్త పన్నుల ప్రతిపాదనలను ఉపసంహరించుకోవలసిందని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్న ఒక తీర్మానాన్ని బొంబాయి కార్పొరేషనుకు పోషలిస్టు సభ్యుడు హారిస్ నేడు ప్రతిపాదించారు

పైనింగు పరీక్షతప్పిన ఉపాధ్యాయుని ఆత్మహత్య

బెల్లారి, జులై 10. స్థానిక వార్తల్లో హైస్కూలులో ఉపాధ్యాయుడైన, టి ఆశీర్వాదంపాలు, 25 సంవత్సరాల వయస్సున్న, నిన్న గుంతికల్లు-గదగ్ బ్యాసెంజరు రైలుబండి బెల్లారి ప్లాటుఫారమును 200 గజముల దూరములో పసిగీచుచుండగా, హఠాత్తుగా ఇంజెను ముందుకు దుమికి, ఆత్మహత్య చేసుకొనెను, తల పూర్తిగా కోసివేయబడెను మొండెముపై గాయమేమీ కలేదు నిన్న ఉదయం ఇతడు స్కూలులో పనిచేసెను ఇతని బుస్‌కోటు జేబులో తన అన్నగారికి వ్రాసిన ఉత్తరము ఒకటి ఉన్నది తన పంచాయతీలో, దానిని చదివారు తనను సెకండ్ గ్రేడ్ టీచర్ల ట్రైనింగు పరీక్షలో తప్పివానినియు, యీ ప్రపంచములో కష్టించి పనిచేసేవారికి తావులేదనియు, భగవంతుడు తనకు తగిన మేధస్సు నివ్వనందున వచ్చే సంవత్సరమునుకూడ తాను పరీక్షలో కృతార్థుడవలేననియు, జ్ఞానియగు ఇంటరు వరకూ కూడా చదివి తప్పిన తన మిత్రుల్ని ఇతరులకు చూపలేననియు, అని ఆ వుత్తరములో నున్నది ఇతడు వివాహితుడు. రైలుక్రిందపడి ఆత్మహత్య చేసికొనెనని తన పంచాయతీ తీర్పు ఇవ్వబడెను

పాలు శరీరము బంగుపులు కిచ్చివేయబడెను ఇతని స్మారకార్థము నేడు వార్తా హైస్కూలు మూసివేయబడెను (స్వ వి)

మంత్రి సోదరుడినన్న పేరుతో మోసం

తిరుపతిలో ఒక వ్యక్తి అరెస్టు

తిరుపతి, జులై 8 మద్రాసు ప్రభుత్వ స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రియైన యస్ శంకరరెడ్డిగారి సోదరుడనని చెప్పకొని, సి రామచంద్రారెడ్డి అనే ఒక వ్యక్తి తిరుమల తిరుపతి దేవస్థానంలో నానా హంగామా చేశాడు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సి అన్నారావుగారు సెనిఫోన్ ద్వారా పంపిన ఉత్తర్వునాననుసరించి, దేవస్థానంవారు, బస, స్వామిదర్శనం విషయంలో ఎవరికీ కల్పించని పాక్యాలన్నీ యీయనకు కల్పించారట

మొన్న శనివారంనాడు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు తిరుమలలో మకాం చేసి ఉండగా, సదరు రామచంద్రారెడ్డి ఆయనవద్దకువెళ్లి, దేవస్థానం సిబ్బందితనపట్ల మర్యాదగా ప్రవర్తించడం లేదని ఫిర్యాదు చేశాడట తత్ఫలితంగా, దేవస్థానం గైడు (పండా) లలో ఒకనికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు 5/-లు జరిమానాకూడా విధించారు

చిట్టచివరకు, యీ రామచంద్రారెడ్డి, మంత్రి శంకరరెడ్డిగారిసోదరుడు కాదని తేలింది 24 తేదీనుంచి ఆశీకపేర్లలో, శంకరరెడ్డి సోదరుడనని చెప్పకొంటూ యీయన తిరుమలలో ఉంటున్నాడని విచారించగా, యిదంతా మోసమని తెలిసింది పోలీసులకు అప్పగించగా 54 ఐ పి సి. క్రింద అరెస్టు చేశారు. దర్యాప్తు జరుగుతున్నది.

మొట్ట మొదటగా రామచంద్రారెడ్డిని అనుమానించి ఆచూకీతీసి పంగతి యావత్తు బయటపెట్టినది ఎ జి లెన్సు ఆఫీసర్ ఎతిరాజులు నాయుడుగారు శంకరరెడ్డిగారికి ట్రంకు పోనుద్వారా యీ పంగతి తెలుపగా, తన సోదరుడెవరూ తిరుమలకు రాలేదని, సదరు రామచంద్రారెడ్డి తన సోదరుడుగాడని చెప్పారట (స్వ వి)

కొరియా యుద్ధవిరమణ చర్చలో చైనా వైఖరి

ఢిల్లీవచ్చి వెళ్లిన భారత హైకమిషనర్ కృష్ణ మీనన్‌గారి ద్వారా బ్రిటిష్‌ప్రభుత్వానికి వివరణ

లండన్, జూలై 11 కొరియా యుద్ధవిరమణ రాయబారాలలో ఏర్పడిన ప్రతిష్టంభన గురించి చైనాప్రభుత్వం ఏమనుకుంటున్నదీ, అసలీ విషయంలో వారిరువస్సు ఏ విధంగా ప్రవర్తిస్తున్నదీ, భారతీయ హైకమిషనరు శ్రీ వి కె కృష్ణమీనన్‌గారు బ్రిటిష్ ప్రభుత్వానికి సూచనగా ఈనాడే తెలియచేశారు

శ్రీ కృష్ణమీనన్ ఢిల్లీలో భారత ప్రభుత్వంతో సర్దార్ పణిక్కర్‌తోను సంప్రతింపులు జరిపి క్రిందటి బుధవారమే లండనుకు తిరిగివచ్చారు

ఆయన తూర్పు దయం విదేశాంగ కార్యాలయంలో బ్రిటిష్ స్టేట్ మంత్రి పెల్హిస్ లాయిడ్‌ను కలుసుకొని చైనా ప్రభుత్వం అసలు వైఖరి ఏమిటో తమకు తెలిసినంతవరకు వివరించేశారు

యుద్ధఖైదీల సమస్యగురించి పెకింగు ప్రభుత్వం మనోభిప్రాయాలేమిటో గూడా చైనాలోని భారతీయ రాయబారి పణిక్కర్‌గారు బెటికి కొంతవరకు లాగగలిగారనీ, ఆయన ద్వారా ఆయావిషయాలను గురించి తమకు తెలిసిన సమాచారం అంతా కృష్ణమీనన్‌గారు పెల్హిస్ లాయిడ్‌కు అందజేశారనీ తెలుస్తున్నది.

శ్రీ కృష్ణమీనన్‌గారు ఈ వేళ యీక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ "చైనాకు ఇండియా బ్రిటిస్ లంటే అందు గౌముఖ్యంగా ఇండియా అంటే ఎంతో సౌహార్దభావం వున్నట్లు పేర్కొన్నారు. మధ్యమధ్య వచ్చే చిన్నచిన్న అవాంతరాలను దాటగల్గితే ప్రపంచశాంతి సులభ సాధ్యమేనన్న అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చారు

చైనాలో 30 లక్షల మంది ప్రజల్ని "వెట్టిచాకిరీ" చేస్తున్నారనేమాట నిజమేనా అని ఒకవిలేఖరి ప్రశ్నించగా, తాను అలాంటిమాట వినడం ఇదే మొదటిసారి అనీ, చైనాలో అట్టిదురాచారం ఉందనడానికి నిదర్శనాలేవీ లేవనీ ఆయన అన్నారు.

భాషారాష్ట్రాలు: అనధికార తీర్మాన ఓటమి

(1-వ పేజీ తరువాయి)

టకు పోవాలి అందువల్ల ఈ తీర్మానాన్ని అంతా జాగ్రత్తగా పరిశీలించాలని, తీర్మాన ప్రతిపాదకులు గూడా ఇది ఇప్పుడు ఉచితమా, అనుచితమా అ లో చిం చ వలసి వున్నదని కోరారు

ఈతీర్మానాన్ని సిద్ధాంతరీత్యా బలపరచడానికి ఎవరికీ ఎట్టి అభ్యంతరమూ లేదు అయితే యిప్పుడు దీన్ని అంగీకరించినా, వెంటనే అమలు జరగదు పోతే ఈసిద్ధాంతాన్ని అంగీకరించడం అంటారా, అది ఎప్పుడో అంగీకరించబడింది దేశంలో చాలా రాష్ట్రాలు ఆ విధంగానే ఏర్పడి గూడా వున్నాయి తక్కినవని ఎప్పుడో ఒక ప్పుడు ఏర్పడతాయి

భాషారాష్ట్రాలను ఏర్పాటు చేయడానికి గూడా బ్రద్దలుకొట్టబడి వుండి వలసిన రాష్ట్రాలు బొంబాయి, మధ్యప్రదేశ్, మద్రాసులు మాత్రమే ఇప్పుడు ఈ 8 రాష్ట్రాలు వున్నాయి వీటని కొద్దిగా సర్దుబాటుచేస్తే మీరో 2 రాష్ట్రాలు ఏర్పడి దేశం అంతటా భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేసినట్లయిపోతుంది

బీహారులో వున్న బెంగాలీ భాషా ప్రాంతాలను బెంగాల్ కల్పవలసిందే నని శ్రీ అయ్యంగారు స్పష్టం చేసారు మనరాష్ట్రంలో ఈ ప్రాంతాలు వుంటే, మనరాష్ట్రం పద్ధతిగా కన్పిస్తుందనే బుద్ధితో, మన ఇష్టాన్ని ఇంకొకరిమీద రుద్దుదామని ప్రయత్నించడం తగనిపని. ఒక భాష మాట్లాడే ప్రాంతాన్ని, ఇంకో భాష మాట్లాడే ప్రాంతంతో అతిక చూడటం ఎన్నడూ మంచిది కాదు, అని శ్రీ అయ్యంగారు హెచ్చరించారు

దేశాన్ని భాషాప్రయుక్తంగా విభజించ దలచుకుంటే, మనం అన్నమాట నువిలబెట్టుకోవడం శ్రేయం అది పెద్ద కష్టమైన పనిగూడా కాదు. బొంబాయిలో గుజరాతి మాట్లాడే ప్రాంతాన్ని సౌరాష్ట్రంలో కలిపి వేయండి మహారాష్ట్రం మాట్లాడే ప్రాంతాన్ని మధ్యప్రదేశ్‌తో కలిపివేయండి కన్నడం మాట్లాడే ప్రాంతాన్ని మైసూరులో కలిపివేయండి అట్లాగే మద్రాసు రాష్ట్రంలో మలబారు ప్రాంతాన్ని కొచ్చిన్ తిరువాంకూరులో కలిపి, ఆంధ్ర తమిళ ప్రాంతాలను విడదీస్తే ఆంధ్రరాష్ట్రం తమిళనాడు ఏర్పడిపోతాయి

శ్రీ అయ్యంగారు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం జరగాలన్న కోరిక నువలపరిచారు ఈ కోరిక తక్కిన అన్నింటి వంటిదిగాదు అంతిక్కన్న విశిష్టమైంది మద్రాసు లేకుండా ముందు ఆంధ్రరాష్ట్రాన్ని తీసుకోవడమే మంచిది అతిరాష్ట్ర ప్రభుత్వి ప్రతి పత్తిలో మద్రాసు కోసం పోరాటం సాగించడం, అనువుగాను, శక్తివంతంగాను పాసుతుంది మద్రాసు నగరం అంతా ఆంధ్రులకు కావాలనటం అసంగతం అయితే ఆంధ్రుల మధ్య తమిళుల మధ్య అది విభజితం కావాలి లేదా కేంద్రపాలిత రాష్ట్రంగా వుండాలి అని శ్రీ అయ్యంగారు అన్నారు

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎ కె గోపాలను మాట్లాడుతూ, 30 సంవత్సరాలపాటు భాషా ధారక రాష్ట్రాలు వుండాలని, తీర్మానించి, వాదించి, ప్రచారంచేసి, కాంగ్రెస్ ఈభావాన్ని ప్రజలలో ప్రతిష్ఠింపచేసి వుండగా, నేడు ప్రధాని నెహ్రూ ఆసిద్ధాంతం తనకు నచ్చలేదనడం, భాషా రాష్ట్రాలను నిర్మించే విషయమై తనకు అంత ఉత్సాహంలేదనడం, తనకు ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నదని అన్నారు. 1948 లోను, 1951 లోను కాంగ్రెస్ జారీచేసిన ఎన్నికల ప్రణాళికలలో ఈభాషారాష్ట్రాల నిర్మాణాన్ని గూర్చిన ప్రసక్తివుంది వాగ్దానంవుంది అట్టి ఎందర్భంలో ఆవాగ్దానాన్ని ఇప్పుడు పాలించ అనీ అనడం, ఆ సిద్ధాంతాన్ని అమలు జరపడంలో కొన్ని కష్టాలు ఉన్నాయని వాదించడం ప్రధానమంత్రి భావ్యంకోదు. భాషా రాష్ట్రాలను గూర్చి కాంగ్రెసు కార్యవర్గం తీర్మానాలలో వివరించినవిధం ఒకవిధంగా వుండగా, ఇప్పుడు ప్రధాని, ఈవిధంగా అనడం కొత్తగావుంది. నిజంగా ఇది ప్రజలకు సంబంధించినంతవరకు కొత్తవిషయమే అని శ్రీ గోపాలన్ అన్నారు.

ఎప్పుడన్నా ఒక పెద్ద సమస్యను పరిష్కరించవలసి వచ్చినప్పుడు, కొన్ని కష్టాలు ఎట్లాగూ తటస్థం అవుతూనే వుంటాయి జమీందారీల రద్దు అనండి, భూమితరాన్ని సంస్కరించడం అనండి ఇవిగాక ఇంకా ఏ సమస్యనన్నా తీసుకోండి, కష్టాలు అంటూలేకుండా ఏసమస్యా పరిష్కారంకాదు ఏదేశంలోనూ అట్లా జరగలేదు ప్రజలు తమకుఒకరాష్ట్రంకావాలని కోరుతున్నారంటే, తమభాషను అభివృద్ధిపరుచుకునే సౌకర్యం, తమ్ముతాము పాలించుకోవాలని అంతే గాని ఇండియాను విభజించాలనిగాని ఇండియాను తునకలు చేయాలనిగాని అన్నదూరాదు అందువల్ల కాంగ్రెసువారిని, బ్రిటిష్ ఇంపీరియలిస్టు పద్ధతులను అనుసరించడం తగదని కోరుతున్నాను అదీకాక భాషారాష్ట్రాలు సృష్టించినంత మాత్రంచేత దేశం ఐక్యతకు భంగం వాటిల్లుతుందని అనుకోవడం అసంగతంగా కన్పిస్తున్నది అసలు అట్టి రాష్ట్రాలను నిర్మించడంవల్లనే నిజమైన ఐక్యత ఏర్పడుతుంది

హైదరాబాదును విభజిస్తే, దక్షిణ భారతం అంతా తారుమారైపోతుందని నెహ్రూ మిన్న అన్న మాటలను విమర్శిస్తూ దక్షిణ భారతానికి అందువల్ల వచ్చే తారుమారు ఏమీలేదు. వచ్చే తారుమార్లన్నీ జాగీర్దార్లకు ప్రజలకుకాదు అని శ్రీ గోపాలన్ అన్నారు హైదరాబాదును విడగొడితే, దక్షిణ భారతంకూడా తారుమారు అయ్యేది, భక్షిణాన కాంగ్రెసు ప్రభుత్వాలు తారుమారైపోతాయి అది అసలు రహస్యం హైద్రాబాదును విడగొట్టడం వల్ల అచ్చట ప్రస్తుతంవున్న ప్రభుత్వం తారుమారవుతుంది హైదరాబాదు తారుమారవుతుంది ప్రజలు మాత్రంకాదు అందువల్ల ఈ విషయాన్ని గూర్చి హైద్రాబాదులో జనవాక్యాన్ని గ్రహించవలసిందని సూచిస్తున్నాను ప్రభుత్వం ఆ జనవాక్యాన్ని పాటించాలి అని ఆయన అన్నారు

శ్రీ గోపాలన్ బొంబాయికమిషన్ ఒకదాన్ని గూడా నియమించవలసిందని కోరారు ప్రభుత్వం ప్రజలు కోరుతున్నవిధంగా ఈ సమస్యను పరిష్కరించకపోతే, కాంగ్రెసు పార్టీకో నిమిత్తం లేకుండా, ఈ భాషారాష్ట్రోద్యమం తీవ్రతరం అవుతుందని గూడా సమ్ముతున్నాను అని శ్రీ గోపాలన్ స్పష్టం చేసారు.

భాషారాష్ట్రాల విషయంలో జరుగుతున్న ఈ ఆలస్యం అందరికీ కష్టాన్ని కలిగిస్తున్నదని సోషలిస్టు ప్రజాపార్టీ సభ్యుడు శ్రీ కేలప్పన్ అన్నారు ఇందువల్ల పరిస్థితులు ఏమిటో మారిపోతాయన్న భయం ప్రధానమంత్రికి ఎందుకో తనకు అర్థం కావడం లేదని, పాత కాలంలో ఎరిస్థితులు ఎప్పుడు కొత్త కాలంలో మారుతూనే వుంటాయని ఆయన వివరించారు దేశాన్నంతా భాషాధారకంగా విభజించాలనడం ప్రస్తుతం ఆలోచించదగిన విషయం కాదని శ్రీ శ్యామనందన్ సహాయ్ అన్నారు

భాషారాష్ట్రాలువద్దని, అని పనికి రావని ఇప్పుడు కొన్ని వ్యాసాలు చెప్పడం చిలిపితనం క్రిందకు వస్తుందని, అసందర్భంగా కన్పిస్తుందని శ్రీ నిజలింగప్ప ఉద్ఘాటించారు ప్రజలు వాటిని కోరుతున్నారు. వారికి వాటిని ఇవ్వకతప్పదు ఇప్పుడు యింకా అందుకు సమయం రాలేదనుకోతగదు ఇదే అదునైన సమయం అని ఆయన హెచ్చరించారు.

రాజాజీ సమాధానం

(3-వ పేజీ తరువాయి)

ప్రాణాన్ని భగవంతునిచేతిలో ఉంచుతానన్నాడు నేను స్వర్గం చూడలేదు గాని బ్రిటన్‌ను చూశాను నిరుద్యోగి అయినవాడికి పనిలేకపోతే ఈ ప్రభుత్వం వారిని స్వర్గానికి పొమ్మంటుందా? భగవంతునిపేరిట మీతో మేము కత్తులు దూయ దలచుకోలేదు కొండల్లోను, చెరియల్లోను, నదుల్లోను భగవంతుడున్నాడని ముఖ్యమంత్రి అంటే మాకు ఆక్షేపణలేదు అన్నంలోను, బియ్యంలోను, నిరుద్యోగిలోను దేవుడు లేడా? రామస్వామి నాయకరుకు అన్నంలో బ్రహ్మ కనిపించకపోవచ్చు, భగవంతుడిలో నాకు విశ్వాసము ఉన్నదో, లేదో అది రహస్యం అది నాకూ భగవంతుడికి సంబంధించిన వ్యవహారం. వీధుల్లో గంతులు ఎందుకు వయ్యాలి

'మాకు ఒక్క జిల్లా పరిపాలన కు ఇవ్వండి మేము స్పెషల్ రైలు వేసుకొని మధురకో, రామేశ్వరమునకో పోము నిరుద్యోగులకు పని కల్పించి దాన్ని ఆరాధమందిరాన్ని చేయగలము గనులను, ఖనిజాలను ప్రయోజనానికి తేగలము మేము రాజ్యంచేస్తే అరాచకాన్ని లేకు. ఈ విమర్శకంతకు మూలకారణం వారిఆలోచనకు కొన్ని భావాలు ఇచ్చాను మా ప్లానే మా చెప్పాను నామార్గమేగాక ఇంకో మార్గంకూడా ఉన్నదని ఆయన అంగీకరిస్తేనాలు రాయలనిమ పంచారం చేసి వచ్చాక ఆదరిద్రనారాయణుని దిర్శనంలో ఇంతేజగత్తూ వాకుకనిపించడం లేదని ఆయన అన్నమాట నిజం. అప్పుడు మా యు. డి ఎఫ్ భావము వారికి కల్గింది నాయిమాటలు వారి హృదయంలో ఒక తింత్రిని గాని, బుర్రలో ఒక స్థానాన్నగాని దట్టితే చాలు. వాకు తృప్తి కలుగుతుంది. .

ధాన్యం విక్రయ లైసెన్సుల ఉత్తర్వు

మద్రాసుకు వర్తింపు

న్యూఢిల్లీ, జూలై 11: 1952 వ సంవత్సరపు ఆహారధాన్యాల లైసెన్సింగు ప్రాయోర్యిటీలు ఆర్డరు మద్రాసు, ఉత్తరప్రదేశ్, బీహారు, సౌరాష్ట్రాలలో జూలై 10 వ తేదీనుంచి అమలు జరుగుతుందని భారత ప్రభుత్వం ఎక్స్‌ట్రాగెజెట్‌లో ఈవేళ ప్రకటించింది.

బడ్జెట్‌పై రాష్ట్రఅసెంబ్లీ చర్చ సమీక్ష

మదరాసు అసెంబ్లీవారు బడ్జెటుపై ఆరురోజులు చర్చను గురువారంతో పూర్తిచేశారు 'రిమూనంధవతి' అన్నట్లు దాదాపు నూరుమంది చర్చలో పాల్గొన్నారు కాంగ్రెసు సభ్యులకు మరూరు రెండుగెట్లు ప్రతిపక్షంవారు మాట్లాడారు ప్రతిపక్షంవారు మొదలెత్తిపోకుండా విశ్వాసం తీర్మానంపైనే తమ "మందుగుండుసామాను" అంతా ఖర్చుచేసినందున అడపాతడపా తప్ప ని

ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1952 సం॥ జూలై నెల 13-వ తేదీ, ఆదివారము

కథానిక

జీవితమంటే?

కు. జానకిరామ్ పట్నాయక్

చంద్రుడు తేఘాలముసుగులో పరున్నాడు చుక్కలు అక్కడక్కడా మిణుకు మిణుకు మంటూ కాపలా కాస్తున్నాయ్ నేనకూడ పెళ్లిపెళ్లిగా వస్తూన్న చల్లగాలుల్ని పీలుస్తూ కండ్లమూసుకొని పక్కమీద దొర్లుతున్నాను హృదయం నుంచి వుప్పొంగుకొస్తున్న ఆనందప్రవాహంలో కండ్లలోని నిద్ర కొట్టుకు పోయింది!

మర్నాడు బి ఏ ఫలితాలు తెలుస్తయ్! నేను తప్పక ప్యాసవుతాను! అదీ మొదటిశ్రేణిలో! స్నేహితులూ, చుట్టాలూ శుభాకాంక్షలు తెలియజేస్తారు మా నాన్నగారి ఆనందానికి అంతే వుండదు! ఇంకా? ఎన్నో టి పార్టీలు బహుమానాలు! . సినిమాలు! సైర్లు! .

అయితే ఒకప్పుడు ఫేలయి పోతేనో? ఛీ! ఛీ! ఫేలయి పోవటమా? ఇంతవఱకూ జరిగిన చరిత్రలో నే నెందులో ఫేలయినానని యిప్పుడిందులో ఫేలవటానికి? అసంభవం! నే నేగనక ఫేలయితే నాతో యెంతమంది జతపడాలి? అబ్బే! ఫేలవుతానన్నది అనకోవల్సిన మాట కాదు! తప్పక ప్యాసవుతాను! అదీ మొదటిశ్రేణిలో!

వివిధాలోచనల్తో ఉంటూండగానే ఉషఃకాంత చిన్నవ్వు తూర్పునూ వికసించింది ఆనందోద్రేకంతో పక్షులన్నీ మనోహరంగా రకరకాల కృతుల్తో ఆహ్వానగీతాలాలాపిస్తున్నాయ్! ఉరకల పెడ్తూన్న హృదయాన్ని సంభాళించుకొని, త్వరత్వరగా కాలకృత్యాలు తీర్చుకొని ఆరుమైళ్లు దూరంలోఉన్న స్టేషనుకు బయలుదేరాను ప్లాటుపారం మీద కాలుంచేసరికి పదిమంది సహపాఠులు కలిశారు మెయిలు రావటాని కయిదు నిముషాలేవుంది! పరామర్శల్లోనూ, కరస్పర్శల్లోనూ మూడు నిముషాలు దొర్లుకుపోయాయి! చేతి గడియారం చూచి "యింకా రెండు నీరుషాలున్నయ్!" అని వాలో వేసే గొణుక్కున్నాను వాకిది గమనించి ఒక మిత్రుడు "ఎం టుకోయ్ ఆ అదుర్దా? నీ చేతిలో నే వుంటుందిలే పంచదాగలడ్డూ! మాటమాత్రం చెల్లం లడ్డూలో, మాడిపోయిన పకోడీలో!" అన్నాడు ప్రశ్నార్థకంగా అతని వేపు చూశాను చిర్నవ్వుతో అతడు ఖచ్చితంగా "మనలేమీ కాదు నువ్వు ఫస్టు డివిజనులో వస్తావు మేము మాత్రం యే రెండో దాంట్లోనో, మూడో దాంట్లోనో ఉంటాం! లేకపోతే అదీ లేదు! నువ్వు వా యు యా నంలో కూచొని పత్రాల్ని పట్టుకొస్తావు మేము కాలినడకతో భూమ్మీది యిసుకరేణువుల్ని వూదుకుంటూ ఉంటాం!

"లేదు లేదు! తప్పక యేదో పొరపాటు జరిగే వుంటుంది!"

* * *

జీవితంలో అపజయం పొందిన దినం యిదే! గమ్యస్థానం చేరుకున్నాక నిలువుపాటు నా కూలి పొవటానికిదే తొలి పారి!

బరువెక్కిన హృదయంతో కాళ్ళీడ్చుకుంటూ మధ్యాహ్నానికింటికి చేరుకున్నాను ఎవరికంటా పడకుండా గదిలో దూరి మంచంమీద పడిపోయాను నేననుభవిస్తున్న బాధ అవ్యక్తం! యింట్లోని వారికి తెలిస్తే యేమంటారో? మా నాన్నగారిని తలచుకుంటే మనసు భేజారెత్తి పోతున్నది! పిల్లవాడు బి ఏ ప్యాసయి మంచి వుద్యోగంలో ప్రవేశించి చేతికి చేయి కలుపుకొడని వారు గాలిలో మేడలు కడుతున్నారు! కాని నేను మాత్రం సర్వస్వాన్నీ దోపిడీ యిచ్చి కేళాను! వారికి ముఖం యెలా చూపటం? ఫేలయిపోయి కూడా యెలా బతికున్నానో వారికే తెలియకున్నది? . ఎందుకో నేనా పడి చావాలని పిస్తున్నది! కాని చచ్చి యేం పాధిస్తాను? బి ఏ ప్యాస లేనుకదా? అయితే బతికి వుండి యేం సుఖం అనుభవిస్తాను? ఏం కాంతి దొరుకుతుంది? అందరూ నన్నే నిందిస్తారు! కాని వాడు స్కూల్ కర్మను యెవరూ అనరు! నిజమే! ఉరితీతు వేరం చేసినవానికి వేస్తారు! కాని ప్రాణాలుతీసిన ఆయుధానికి వెయ్యరు కదా?

సాయంత్రం కావస్తూంది నేను మూతిం తిలగడలో ముఖం దూర్చుకొనే ఉన్నాను తలయెత్తి చూసే పరికి యెవరో తలగడను తడిపివేసి పట్టనభిలాషాను కండ్లూ బుగ్గలూ తడుముకొని చేసరికి యేడుస్తున్నట్లు గ్రహించాను హృదయజ్వాల కండ్లనుంచి నీటిధారలై బయటికి ప్రవహించుకొస్తున్నదికాబోలు? కండ్లను కమీజుతో తుడుచుకొని కిటికీదగ్గఱకు పోయి నిల్చున్నాను! వాకు మర్లే సూర్యుడుకూడ అప్పుడు దినవకువాలి కృంగిపోతున్నాడు! మా నాన్నగారు ఆఫీసునుంచి వచ్చే వేళయింది నీలి మబ్బులు అంతటా వ్యాపిస్తున్నాయ్! వాటికి మర్లే నాలోకూడ చింత క్రమక్రమంగా వ్యాపించుకు పోతున్నది! నా పాడు ముఖాన్ని వారి కవిధంగా చూపించేది? వారిని యేవిధంగా సమీపించేది? మా పతితల్లి యీ సంగతి వింటే నిజంగా చండికావతారం తెల్వక మానదు!

"రామం యెక్కడ?" మా నాన్నగారిస్వరం వినిపించింది వారొచ్చేశారు! నా విషయం అడిగారు కూడాన్ను! ఏమి చేయడం? ఉండడమా? పారిపోవడమా? ఆత్మహత్య చేసు.. అబ్బా!

"యీదినం రిజల్ట్సు ఔటయాయ్! వాడెడి?" అన్నారు వారు

"పొద్దుటనుంచీ గదిలో బజ్జున్నాడు!" ఇది మా పతితల్లి జవాబు!

ఏమీ తోచక ఆకాశంవేపు చూస్తూ నిల్చున్నాను చెవులుమాత్రం వెనుక నుంచి వస్తూన్న అతని పదధ్వని వింటున్నాయ్! . వారు మెల్లిమెల్లిగా వస్తున్నారు నా శ్వాస వడివడిగా బయటకూ లోపలకూ పరుగులెడుతున్నది! వారు సమీపించారు! భుజంమీద వారి చేయిపడ్డది!

"ఒంట్లో యెలా వుంది?" అని ప్రశ్నించారు నానోటినుంచి జవాబు రాలేదు.

"ప్యాసయావా?" రెండో ప్రశ్న వేశారు నన్ను తవవేపు తిప్పుకొని!

వారి పౌమ్యమూర్తిమీదకు నా దృష్టి పోయింది 'ప్యాసయావా?' అన్నదానికి వాడిపోయిన లతలా నా మెడ దిగువకు వాలిపోయింది వారు నా భుజాన్ని వూపి "మాటాడం వేం?" అని గద్దించారు

"లేదండీ నాన్నగారూ!" అంటూ వారి పాదాలమీద పడిపోయాను హృదయం తిరిగి పుప్పివపెట్టుగా ద్రవిభూతమైపోయింది! చెక్కచక్కయేడుస్తూ ఆ పాదాల్ని అలానే పట్టుకొని ఉండిపోయాను

"ప్యాసవకపోతే యేం ఘనకార్యం చేయటాని కింతికొచ్చావ్? దగ్గఱగానే యేరు రెండు ఒద్దూతీసి పాఱుతూండికదా! అందులో పడి చావలేకపోయావ్? సిగ్గులేని విధవ్వు ముఖం యెలా చూపించటానికొచ్చావ్?" అని పతితల్లి గద్దించింది!

"పోనిద్దూ యెందుకలా అంటావ్? పాపం చదివి చదివి లేజారెత్తిపోయి ఫేలైపోయాడు!" అని ఉరిపివపుంచు మీద ఉప్పచేసి నాన్నగారు పాదాలు లాక్కొని జల్లిపోయారు

ఫలితాలు తెలియని నిన్నటివఱకూ ప్రపంచం నన్నొక మేధావంతునిగా తలిపోసింది! ఆ ఫలితాలు బయటపడ్డ యీ నాడు ప్రతీ ఒకరు నన్నొక తెలివితక్కువ దద్దమ్మగా ఇమకట్టి కేశారు! లోకం తీరే యింతకామాసు!

ఆత్మీయులనుంచి అన్నిమాటలు విన్నప్పటికీ నా హృదయం చలించలేదు! ఆత్మహత్యా ప్రయత్నం చేయలేదు!. యీ దినం కాకపోతే రేపయినా నా కృతార్థతి బయట పడుతుంది! తప్పదు! చదువు ఆరంభించి యింతవఱకూ యే ఒక తరగతిలోనూ తప్పలేదు! కాగా ప్రతీ యేడాదీ ప్రథమశ్రేణిలో వస్తున్నాను! అయితే యిప్పుడేనా ఫేలవడం? ఏదో పొఱపాటువల్ల నా నంబరు అచ్చుపడలేదు!

రాత్రయింది! యింతవఱకూ భోజనానికెవరూ పిలవటంలేదు పరికదా గుక్కెడు మంచినీళ్లయినా యిచ్చిన పాపానపోలేదు! అయినా ఆకలీ దాహమూ చావనే చచ్చాయి! మరెందుకు?

నిద్ర లేకుండానే తెల్లవార్చాను! పగం ప్రాణాల్తో స్టేషనుకు వెళ్లాను దుఃఖంతో బరువెక్కిపోయిన తిలపరిగా మోదకు లేవనేలేదు!

వేళకే మెయిలు వచ్చింది! తిరుగా వెళ్లిపోయింది! తప్పిపోయిన మరికొందఱి విద్యార్థుల నంబర్లు అచ్చుపడ్డయ్! వాటిలో నాది మాత్రంలేదు!

తిరుగా యెన్నోమాటలు విన్నాను! అన్నీ సహించాను! ఎందుకు? అజ్ఞాతమైన ఒక ఆశబలం యిస్తున్నదూనాన!

రెండుమూడు రోజులు దొర్లుకు పోయాయ్! ఆ మర్నాటు మరికొన్ని ఫలితాలు తెలుస్తయ్! కాని?

"రామం!"

కఠోరంగా పిల్చారు నాన్నగారు. భృకుటిపాటుతో లేచినిల్చాను

"ఏమిటిది?" మరింత కర్కశంగా ప్రశ్నించారు!

నాకు మాటరాలేదు చేతిలో ఉన్నది ఏకో సినీమా మాసపత్రిక! నిజంగా అది చదవాలని తీయలేదు. యాదాలాపంగా పత్రాలు తిరుగవేస్తున్నాను ఇకేముంది? ఖూనీ చేయలేదు! కాని చేతిలో ఆయుధం ఉంది! నేరం స్థిరపడిపోయింది! "సిగ్గులేదూ ముఖానికి? యిలాంటివి చదివేకదూ పరీక్షను పాతిపెట్టావ్? ఛండాలుడా? మావానికి మగ్గిచావక సినీమా మేగజైన్లు పట్టుకొని కులుకుతున్నావ్?" అని ఆ పత్రికను లాక్కొని ముఖాన్నే సిగ్గొట్టారు

"సినీమాపత్రికలూ, పిక్సు పత్రికలూ చదివే దొరగారు బి. ఏ ఫస్టు క్లాసులో ప్యాసయారు! హుం! పొరుషం ఆ వెదిఉంటేగా జన్మకు? పరోక్షరైతే యీ పాటికి యేందులోనో పడి చచ్చిఉందురు! . అయినా వీరికి చావందుకు? నాన్నగారి సంపాదన తేరగా వస్తూంటే పాల్లో స్నానం చేయొచ్చు!" అన్న పతితల్లిగారి మాటలు చెవుల నుంచిపోయి హృదయంలో నాటుకున్నాయ్! తల గిఱ్ఱుమన్నది! పహనం కర్పూరంలా కరిగిపోయింది! మర్నాటి ఫలితాలగురించి పెట్టుకున్న ఆశలు అంతరించాయ్! . చావే కారణ్యంగా కన్పించింది! ఫేలయిపోయిన పాపానికి చావే ప్రాయశ్చిత్తమైతే మరెందుకు చావకూడదు? బతికివుండి యేం కాంతి సౌఖ్యాలనుభవించటం? చస్తే చిరశాంతి జరుగుతుందేమో?

రాత్రి పదయింది! దిక్కులన్నీ శూన్యంగా ఉన్నాయ్! ఆకాశం మౌనం వహించి ఉంది! నా పాదాలు రైలు పట్టాలు చేపుపోతున్నాయ్!

గాలిలో హాయి ఉంది! పువ్వుల్లో వాసన ఉంది! వెన్నెల్లో చల్లదనం ఉంది! ప్రకృతిలో మాధుర్యం ఉంది! కాని నాలోమాత్రం జీవంలేదు! ఏ మాత్రమూలేదు! ఏదో ఒక ప్రేరణ మాత్రం నిర్జీవంగావున్న నా శరీరాన్ని అనంతంగా పఱచి ఉన్న ఆ యినుప పట్టాలవేపు పోసుకుపోతున్నది! కాస్సేపటిలో మృత్యు యా పంతో రైలుబండి వస్తుంది! మరి మరి . అప్పుడు!

"అహ హ్హ హ్హ"

భీషణమైన అట్టహాసాన్ని విని గతుక్కుమన్నాను వనక్కు తిరిగి చూశాను! ఏదో వల్లనిదాయ పూకుంటూ నా వేపే వస్తున్నది! బహుశా మృత్యువై ఉంటుంది! శరీరం ఒక్కసారి జలదరించింది! కాని అంతిలోనే నవ్వూ వచ్చింది! చావు కోపం పోతున్న వాడికి యెందుకు భయం?

"ఏయ్! నిలబడు!" అంటూ ఆ ఛాయ సమీపించింది చంద్రునికప్పిన మేఘాలు విడిపోయాయ్! వెన్నెల్లో ఆ ఛాయ ఒక పురుషవ్యక్తి అనీ, అతని నోటినుంచి వస్తున్న దుర్వాసనబట్టి అతడు తప్పతాగి ఉన్నాడనీ గ్రహించాను నేను జవాబివ్వకపోవడం గమనించి భుజంమీద చేయివేసి యిలా అన్నాడు "మాటాడవేం? మూగాడివా? చూడు ప్రకృతి యెంత మనోహరంగా ఉందో?"

అప్పటికి నేను జవాబివ్వలేదు నా భుజం పట్టుకొని వూపుతూ "ఏమిటా వల్లెచూపులు? ఎవరికోసమా నిరీక్షణ?" అని గట్టిగా అరచాడు! నాకు

(ర-వ పేజీ చూడుడు)



కర్నూలులో వనమహోత్సవం సందర్భంలో జిల్లాకలెక్టరు పటేమణి, ఒక మొక్కను నాటి నీరుపోస్తున్న దృశ్యం.

మద్రాసుప్రాంతపు ఆర్మింగ్ కమాండర్ బ్రిగేడియర్ యం. ఎస్. థిల్లాన్ వనమహోత్సవ వారం సందర్భంలో జులై 7-వ తారీఖున ఏరియా హెడ్ క్వార్టర్సు ఆవరణలో మొక్కలను నాటుతున్న దృశ్యం.

జగ్గయ్యపేటలో వనమహోత్సవం ఊరేగింపు.



చిత్తూరు జిల్లాలో క్షామ బాధితుల సహాయార్థం అమెరికన్ క్రిస్టియన్లు పది లక్షల పౌండ్ల ఆహార పదార్థాలను విరాళంగా యిచ్చారు ఈ ఆహార పదార్థములను వెల్లూరునకి చెందిన బాల్టిమోర్ లో ఓడికెక్కించి, రవాణా చేయడం ప్రారంభమైంది అమెరికాలోని భారత రాయబారి శ్రీ సేన్, సేలంలో కౌన్సిల్ పరిపాలన శాఖా కార్యదర్శినుంచి, రేపులో ఈ ఆహార విరాళమును స్వీకరించారు ఆహారం ఓడలోకెక్కిస్తుండగా, భారత రాయబారి సేన్, ఆయన పత్నీమణి పరిశీలిస్తున్న దృశ్యం.

పెద్దనాయని చెరువు ప్రాజెక్టును మైనరుఇరిగేషనుస్కీములో చేర్చాలి

మాదిరాజు రామకోటేశ్వరరావు

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా చెన్నారావుపాలెం గ్రామములో అవాదినీద్దమై పుణ్య పైభవమును నాటుచున్న "ఒక పెద్ద తటాకము" పెద్దనాయని చెఱువు అనే పేరుతో ఉండిఉన్నది దానికి చాల గట్టి మరమ్మతు చేయబడిన ఒకతూము యధాస్థితిలో ఉన్నది దానిలోనుండి ఒకమనిషి లోపలనుండి చెలుపలికి రావచ్చునని తెలియగలదు దీనినిబట్టి దాని అధికతి గ్రహింపవచ్చును కాపవములు మొదలగు రికార్డులు కనుపించలేదు కాని, పరంపర తెలిసినగాధను బట్టి యీ చెఱువునీరు 8 మైళ్ల దూరమునున్న కృష్ణానదివరకు పారుదల అయినదనిన్నీ, చెఱువులోతట్టు, ఒక పెద్దసుందు ఉండెననియు, దానినీనిన వందకుపైన ఆవులు పడుకొనినవని వినియున్నారు ఆ జిల్లాకు శివారులో అనగా చెఱువుకు 5, 6, ఫర్లాంగుల దూరములో చెరువు కలింగనుండి ప్రవహించెడి కట్టేటికి కట్టబడి శిథిలమైన ఒక ఆనకట్ట నేటికిని కనబడుచున్నది ఎత్తయిన కట్టయు, వెడల్పుకట్టడమున్ను, గొప్ప కలింగయు, గట్టిస్థితిలో మొత్తం మీద యీ చెఱువు ప్రాజెక్టు పురాతనమైనదనిన్నీ, రెండువందల సంవత్సరముల పైకాలమునకు యుద్ధస్థితియందున్నదనిన్నీ, అంచనా వేయవచ్చునం

ఈ చెఱువు పాతికట్టయే చాల ఎత్తయినది. దానిని పి డబ్లియు డి గట్టి మరమ్మతు చేసియుండిరి ఈ చెఱువుకు వాల్గుమైళ్ల దూరమునన్న మిడిచర్ల శివారులోనుండి బయలుదేరిచిన్న చిన్న వాగులను తివలో చేర్చుకుని చెరువులో చేరి నాల్గు అంగుళముల వర్షముతో సెనను నిండించి మిగిలిన నీరును తిరిగి యేరుగా ప్రవహించుచు పరిటాల గ్రామములో యిటీవల వేయబడిన చెరువునునింపి, శేషనకొండవద్ద కృష్ణలో చేరుచున్నది యీ వాగు కొన్నిచోట్ల కట్టేలనియును, కొంతి దూరము ఏనుగు గడ్డవాగు అనియును పిలువబడుచున్నది దీనికి అల్లూరువద్ద తూర్పుగా తిమ్మాపురపు శివారులోని కోనాయ గండివద్దనుండి వాగు స్వయంపమున బయలుదేరి ఒక ప్రవాహము అల్లూరు సమీపమున యీ కట్టేరువాగులో చేరుతున్నది మరియు చెరువులో తిట్టునకూడ తూర్పునుండి ఒక కొండవాగు చేరుచున్నది జాజ్జారు శివారులో కన్నెకరుదువాగు అనే వాగున్ను జగ్గన్నాథపుర సామీప్యమునుండి బయలుదేరి రాళ్ళవాగున్నూ, గొట్టుముక్కల సమీపమున ఉన్న తోళ్ళవాగున్నూ, పరిటాల శివారులో చేరి మర్దులమ్మవాగు, బొల్లిగుండు వాగు అనేవి ఉపజల ప్రవాహములుగా ఉన్నవి.

ఈ ప్రవాహ జలమును సద్వినియోగము చెయబూనినట్లయిన మూడు వేల ఎకరములు పల్లపుసాగు అగుననుటలో సందేహములేదు. ఇంతసాగు ఒకప్పుడు అయినదని పూర్వులు చెప్పుకొనేవారు ఇప్పటికిని ముందు చెప్పిన విధమున ఈ క్రింద నుదహరించిన ప్రకారం భూమి సాగు అగునని మా విశ్వాసము.

	ఎకరములు
1 పెద్దాపురము ఊరుచెట కట్టుచున్న కట్టుక్రింద అల్లూరు శివారులో	200
2. కోనాయగండి ప్రాంతముల చెరువు వేసినట్లయిన అల్లూరు, చెన్నారావుపాలెం .	400
3. పెద్దనాయని చెరువు గండి వేసి మంజూరైన ఎస్టిమేటు ప్రకారం అక్విడెటు కట్టినట్లయితే చెన్నారావుపాలెం, జాజ్జారు శివార్లవరకు	700
4 పరశింహారావుపాలెం శివారు	200
5 గొట్టుముక్కలలో ప్రస్తుతం రైతులు తమ శక్తికొలదిగా కట్టిన ఆనకట్టను పక్కా మరమ్మతు చేసినట్లయిన	400
6 పరిటాల చెరువుక్రింద ప్రస్తుతపు సాగు	800
7 ఈ చెరువును వృద్ధిచేసి పట్లయిన ఇంకా సాగు	800
మొత్తము	3,000

పెద్దనాయని చెరువు మరమ్మతు చేయబలయునని ఇరిగేషను డిపార్టుమెంటువారు 1908, 1909 సం॥ సంకల్పించి, గండి వేయించి కరకట్ట చెరువుకు రాయికట్టి యింతవర్షము మరమ్మతు పూర్తిచేసివారు లోతట్టు రైతుల పట్టాభూములు సుమారు 40 ఎకరములు నష్టపరిహారమిచ్చి తీసికున్నారు రైతుల భూములలోనుండి కాల్వల కొరకు భూమి తీసికొని కాలువలు త్రవ్వించివారు కాని వాగుకు కట్టవలసిన అక్విడెటుకు రూ వేల రూపాయిలయినా మంజూరు ఇవ్వక బ్రిటిషు ప్రభుత్వాధికారులు 15 సం॥ల కాలము వరకు రైతులమొరలను వినక వివాదకారణ చేసివారు ఈ కారణముచే 130 ఎకరములు మాత్రమే పల్లపుసాగు అగుచూ వచ్చినది ఈచెరువు మరమ్మతు అయిన పిమ్మట, పరిటాల జాగీరుదారు యీ వాగుకు అడ్డుకట్టకట్టి క్రమక్రమముగ మరమ్మతు చేయుచు సంవత్సరముల పేరిట 800 ఎకరములవరకు పల్లపుసాగు వృద్ధిచేసినారు కాని బ్రిటిషు అధికారులు ఎరిగి యుండియు మాటమైర వినియుండలేదు.

1924 సంవత్సరము మేనెలలో ఆకస్మాత్తుగ ఒక తుఫానువచ్చి కృష్ణాజిల్లాలో 60 70 పెద్దచెరువులను తెంపివేసినది కట్టవద్ద 40 అడుగుల నీరుపైకి లేచి, కట్టపైనుండికూడ పారలితుదకు వాగుప్రవేశమున గండికొట్టినది.

చెరువును మరమ్మతు చేయుటకు ప్రజలు పెట్టుకున్న మొరలు బహుళ సంఖ్యాకములు అయినను ప్రభుత్వ అధికారులు వాటిని చెవిపెట్టలేదు. దీనితో పాటు తెగిన పరిటాల చెరువును అచ్చుటి జాగీర్దారు మరమ్మతు చేయించెదనని తరువరి క్షేత్ర శ్రీ యాకుబ్ హుస్సేన్ మంత్రిగారు రైతుల దరఖాస్తుపైన పునర్విమర్శించుటకు ఉత్తర్వు యిచ్చిరి తరువాత శ్రీ "రామసుందరం" ఎగ్జిక్యూటివు ఇంజనీరుగారు గ్రామలెక్కలను, ప్లానులను, ఎస్టిమేటును పూర్తిగామాచి చెరువు మరమ్మతు చేయుటకు పదభిప్రాయము నిచ్చిరి.

చెరువు తెగిన తరువాత కాంగ్రెసు మంత్రివర్గకాలము వచ్చేవరకు గడచిన కొన్ని సంవత్సరములలో ఇంజనీరింగు డిపార్టుమెంటు అధికారులు ఇచ్చిన రిపార్టులవలన ఈ చెరువును టి. ఆర్. కాళనుంచి తొలగించుటయు, లోతట్టు భూమిలో తుమ్మలు, వగైరాలు పెంచి డబ్బు సంపాదించుటయు కొంతికాలం జరిగినది ఆటుపిమ్మట "వాల్" కలెక్టరుగారు కొందరు క్రింది తరగతుల బీదవారలకు యీభూములను పంచిపెట్టవలయునని అందుకొరకు కో-ఆపరేటివు సిస్టముపైన కాలనీ ఏర్పాటు చేయవలయునని శివార్సు చేసినందున ఆ క్రమకారము లోతట్టు భూమిని అల్లూరు చెన్నారావుపాలెం గ్రామములోని కొందరు రైతులనున్నూ, గ్రామమునపబు, కరణములకున్నూ పంచియిచ్చిరి ఈ స్కీమును పెరవేర్పుటకొరకు ఒక కో-ఆపరేటివు సొసైటీకు నియమితుడైయున్నాడు రామసుందరంగారి రిపార్టును గమనించియుండలేదు.

700 ఎకరముల పల్లపు పాసుకు ఆధారభూతమైన చెరువును మరమ్మతు చేసి సంవత్సరమునకు దాదాపు 700 పుట్లధాన్యమును పండించి సుమారు వయ్యిమంది కూలిజనులకు జీవనోపాధి కల్పించే ఏర్పాటు చేయక, లోతట్టు భూములో సైవిధముగ కాలనీ ఏర్పాటుచేయుట అనగా "బాగ్గుమ్మకై కల్పతరువు పొడుచుట సుమతీ"

ప్రస్తుత ఆహారసమస్య యావద్భారతదేశమును ఎదుర్కొనియున్నది. అధికాహారోత్పత్తికారకబుద్ధిమంతులు అనుదినము వ్యవసాయాభివృద్ధికి సలహాలనిచ్చుచున్నారు. వ్యవసాయాభివృద్ధికి నదీనదముల ప్రాజెక్టులేగాక మైనరు ఇరిగేషను మరమ్మతులు విరివిగా జరుపవలసినదని అనుదినము కోరుచున్నారు. ప్లానింగు కమిటీవారు ప్రతి జిల్లాలోను కమిటీలద్వారా విషయములను తెలిసికొని కొంతడబ్బు వ్యయముచేయించి జలాధారములను, జలాశయములను బాగుచేయించుటకు పూనుకున్నారు యిట్టి తరుణమున మా పెద్దనాయని చెరువు ప్రాజెక్టును గురించి ఉన్న కాధికారుల దృష్టికి తేవడము సమంజసమని విశ్వసించుచు యీ విజ్ఞప్తిని నివేదించుచున్నాము. సుమారు 400 ఎకరములు పరటాగా ఇప్పించుటము సమంజసమగును, న్యాయముగను ఉండగలదు

Sparkling Teeth & Healthy Gums

నీమ్ టూత్ పేస్టు వాడితళతళలాడే దంతాలను, ఆరోగ్యకరమై దృఢతైన చిగుళ్ళను నిశ్చయంగా పొందండి ఆరోగ్య సూత్రములమీదను ఆధునిక శాస్త్ర సూత్రములమీదను తయారుచేయబడింది

వేపపుల్లయొక్క విషహర, దుర్గంధ హరగుణములు కలిగినది

A Calcutta Chemical Product

మద్రాసు ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు.

శతమూలికాది లేహ్యము

40 తు - రు. 18-0-0

లోహపాత్రకసింధూరముతో; రత్నశ్శాలతో తయారుచేయబడినది

ఈ లేహ్యము స్త్రీపురుషాదుల సమస్త మలవ్యాధులవలన కలిగు బాధలను శరీరమున అయిదేడు పొడలు మచ్చలు; 20 మేహములను; 18 కుష్ఠువులను స్త్రీలకుతలాల కనుమలు, వక్షనంతానము మాన్పి, చక్కని సంతానము కలుగజేయును.

శ్రీ భుజంగరాజ్ వైద్యశాల, కాళ్లకూరు, గోదావరి జిల్లా.



మలేరియా

మూలమేం ప్రాణముంటే తీయు మహామారి ఈ సంవత్సరం కనీసం 30 కోట్ల ప్రజలకు మలేరియాతో జ్వరవడుతారు వీరిలో కనీసం 30 లక్షలమంది మరణిస్తారు

క్వినా!

ఆరోగ్యహేతువుగా సేవిస్తుంది

గత 130 ఎండ్లుగా మలేరియా చికిత్సకు క్వినా ముఖ్యాధారంగా ఉంది రోజుకు 1 నుండి 1½ గ్రాములు (15 నుండి 30 గ్రెయిన్లు) క్వినా తీసుకుంటే 7 రోజులవరకు వేసిస్తే అది మలేరియా ఒక్క జాడినీ నయం చేస్తుంది.

తిరిగి తిరిగి వచ్చే మలేరియాను పూర్తిగా నయం చేయేందుకు క్వినైన్ 14 రోజులు వేసిస్తే ఉత్తమంగా వని చేస్తుంది ఇది క్వినైన్ బిల్లేళ్ళ, పెంటా క్విన్ పొప్పేలుగా మార్కెటు చేసిన క్వినైన్ మిశ్రమము నీవిని వైద్యులు చెప్పినట్లుగా వేసిందవలెను

దిగువతిలిపిలు: మార్టిన్ & హారిస్ లిమిటెడ్ మంగళావరపుపేట్టేరి. మద్రాసు

E-2

పాలసుగంధ లేహ్యం

పనేపేహాములు పేహాపొడులు, మర్దనాలు, కరువులు, దర్మవ్యాధులు, కుష్ఠు, మంద్దము, కీళ్లనొప్పులు మొదలగు వ్యాధులను భుంచియలలో అద్భుతమైనది 2 డబ్బీలు భోజనం 20 తులములు డబ్బీ రు 2-0-0, పోస్టేజి ప్రత్యేకము

జి.సి.ఏ అండ్ కంపెనీ, ఆయుర్వేద మహాలయం, పెరిదేవి, (నెల్లూరు జిల్లా)

బహుమతి రు 500

(గవర్నమెంటు రిజిష్టర్డు)

తెల్ల వెంట్రుకలను పోగొట్టును

రంగులనుపూసి మోసపోవద్దు అది అశాస్త్రీయము మా సువాసనగల "మహిమోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారై 60 నుండి వయస్సువరకు వెంట్రుకలను వల్లగా నల్లదనమును ఇదివరకే మెదడుకు చలవనిచ్చును. తలనొప్పి, తలనొప్పి వగైరా జబ్బులు రావిడుదు "జ్ఞానకళ క్రిగా కంటిచూపును వృద్ధిచేయును కొద్దిగా వెరిసివుంటే ఒక సీసా రూ 3-8-0, 3 సీసాలు రూ 9-0-0 సగము వెరిసివుంటే ఒకసీసా రు 5-0-0 3 సీసాలు రూ 12/- పూర్తిగా వెరిసి వుంటే ఒకసీసా 7/- 3 సీసాలు రూ 18/- అధి వనిచేయదని విరూపించిన రూ 500/-

INDRA LABORATORIES
(18) P o RajDhanwar (H Bagh

(బహిష్టు) ఏ హేతువువలన ఆగిపోయినను నిరపాయకరమైన ఔషధ ప్రవర్తిని (గవర్నమెంటు రిజిష్టరు) సేవించినచో ఒక్కరోజులో తిరిగి యథావత్తగా బహిష్టు మొదలవుతుంది రు 7-0-0 వంతున విలోరమునకు "వర్జిత్" శాస్త్రీయకరము రూ 4/ ఎక్కువకాలము రూ 7-8-0 వి పి ఆర్డరు 14.

(ఒరుబీజము) పిల్లలు కాయక పోతే ఒరుబీజము వాతరోగము వి హెచ్ ఆయిల్‌తో వెంటనే నివారింపవలెను మొదట శుద్ధము, పొప్పి వాపు క్రమము పోవును రు 4. రోజికి మందు రూ 3

MAVIRAJ R N CHAKRAVARTY (A P)
BHAWANIPORE — CALCUTTA 25

పాకిస్థానులు:-మెస్సర్సు మిలాకా అండ్ మిల్లర్, 157 బ్రాడ్వే మద్రాసు

పంపక్షరముల అనుదవము గల
రెడ్డి అండ్ కో.(రజిస్టర్డు)
సర్వమేహ వ్యాధి రోగ నిపుణులు
ప్రమేహ, బొల్లి, గ్యారంటీ చికిత్సకు
రెడ్డి అండ్ కో. గోదావరి
(పశ్చిమగోదావరి తూర్పు జిల్లా)

కావలెను

ఈ క్రింది స్థలములలో మా ఆంధ్ర దైనిక, సచిత్రవార, భారతి మాస పత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు స్యూస్ వెండర్లు కావలెను

ఊరు:	జిల్లా:
డోర్నకల్	Nizams
పామిడి	(అనంతపురం)
అమ్మవద్రోలు	గుంటూరు
ఉప్పుసుందూరు	"
బంటుమిల్లి	కృష్ణా

మేనేజరు, ఆంధ్రపత్రిక.

జీవితంఅంటే...?

(5 వ పేజి తరువాయి)

మహానాథ్ కోపం వచ్చింది! కాసులోతు పెద్దగా! ఏమిటీ బాధింపు?

తిరిగా అతడు "ఎవరికోసం తమ్ముడూ చూస్తున్నావ్?" అని అతి మెమ్మదిగా ప్రశ్నించాడు నేనిక వూరుకోలేక పోయాను "చావుకోసం!" అని గర్జించాను అది విని అతడు విరగబడి నవ్వుతూ "మహవ్వా! ఎంత సులభమయిన మాటన్నావ్ తమ్ముడూ? కావలిస్తే నన్నూ తోడుచేసుకో!" అన్నాడు. ఏం జవాబివ్వాలో స్ఫురించిందికాదు అతనే తిరుగా అందుకున్నాడు. "లోకులేమన్నారో విను! 'సజ్జనుకే సజ్జనమిలేలో చందనపు మేకర్పూర్' తెలిసిందా? ఏదీ ఒకసారి! యిద్దరమూ ఒకసారి కావలించుకొని తరువాత మృత్యుదేవతి ఒడిలో శాశ్వతింగా పరుందాం!" అని నా చేతిని గట్టిగ పట్టుకున్నాడు

అతని ప్రవర్తన నాకేమీ బచ్చింది కాదు పెద్దపని పామకలో పుడకలా తయారయాడు. చావుకోసం తెగించిన వాడికి మధ్య నీ ఆటంకం యేమిటి? . బండిరావటాని కన్నా వ్యవధిలేదు వచ్చేసుందీ ప్రాణాలు యీతెగుబోతుచేతుల్లో పతితమైపోతోంది!

బలవంతంగా చేతిని విడిపించుకొని పట్టాలమధ్యకు పోయి పడుకున్నాను అతిడూ నా వెను వెంటనే వచ్చి నాప కర్కశే పరుస్తాడు "హోయ్ హోయ్ ఎం చక్కనిగాలి! దీనికే మలయమారుతం అంటారు! యీవెన్నెలా, ఈగాలీ ఈనిశ్శబ్ద వాతావరణం హృదయంలో తీయని గుబుల్నీ, శరీరంలో మృదువైన గగుర్పాటునీ కలిగిస్తున్నయ్! కాని తమ్ముడూ పీపుక్కింద గేమిటో యీ యింత గట్టిగా తగులుతున్నదీ . అరరె రైలుపట్టాలోయ్! నువ్వూ కూపట్టామీద పరుస్తావా నేమిటి?" అంటూ అతడు లేచి కూచున్నాడు నన్నూ లేవమన్నాడు కాని నేను లేవలేదు అది చూసి తమ్ముడూ పట్టాలమీద పడుకోవద్దు బండిగాని వస్తే తారునవస్తావ్" అన్నాడు నన్నొదిలి పెట్టవయ్యా నా ఖర్మానికి! బండొస్తే రానీ! చంపనీ! ముక్కలు చేసి పేయనీ! నీకెందుకు మధ్యనా? అని అతణ్ణి తన్ని బయటకు నెట్టే వేశాను. అతడు శరీరాన్ని దులుపుకుంటూ లేచినిల్చొని వికటంగానవ్వి "నమస్తేభాయీ! అరరే నమస్తే కాదు ధన్యవాదాలు తమ్ముడూ! చూచుకోగా అన్నాపు! అతురలక్షలివ్వొచ్చుకదోయ్ నీకు! . అరే పిచ్చివాన్నా! బండికిందపడి, ముక్కలైచచ్చి యేమిటి సాధిస్తావోయ్! చూడు! నిజంగా నెబుతున్నాను నాతో గాని ఉన్నావూ అంటే కాలం యెంత మజాగా గడిచిపోతుందో ఒకసారి చూడు! ఉమర్ ఖయాం జీవితం మనది - డబ్బుకాలాచిస్తానేమో? రేడియో దగ్గర నిల్చుని - గొంతెత్తాగా అంటే ముప్పయికి తక్కువ వుండదు. పత్రికలకు కథ రాశామా అంటే పాతికకు తక్కువ ఉండదు!. ఇద్దఱ మూకాలాన్నీ యిట్టే చెట్టేయ గలం! అన్నాడు నేనేమీ జవాబివ్వకుండా బాగా సర్దుకుని వెళ్లికిలా పరున్నాను అది చూసి అతడు దగ్గర కొచ్చి కూచొని గొంతు అదోలాచేసి అన్నాడు "ఒక పనిచెయ్! . ముందుగా ఎవరి పైలు కిందనైనా పడిమాడు! ఎలా వుంటుందో తెలుస్తుంది మజా!" అప్పటికీ నేనూరుకున్నాను

"బానే గాని యిప్పుడు రాబోయే బండికిందనేనా పడ్డం" "ఆఁ" అని కుప్పుతంగా జవాబిచ్చాను కాలం చాపకింద నీరులా చల్లగా ప్రవహించుకుపోతున్నది సిగ్నలుదగ్గర పచ్చ దీపం వామృత్యువును ఆహ్వానిస్తున్నది. దూరంనుంచి ఆదివతి గొంతుధ్వని బొంగురుగా, భయంకరంగా వినిపిస్తున్నది! ఇంకో అయిదు లేక పది నిముషాలు మాత్రమే! కాని ఈ తాగుబోతువధివ నన్ను ప్రశాంతంగా చూడనిచ్చేటట్టులేదు!

తిరుగా ఏదో వాగనారంభించాడు!

"ఓహో! యిదాసంగతి? ఈ బండిలో-నిన్ను ప్రేమించి, దగా చేసిన నీ ప్రియురాలొస్తున్నది కదూ? అందుకే ఆమె ఉన్న బండికిందపడి ముక్కముక్కలైపోవటానికి నిశ్చయించుకున్నావ్! కేహుభాష్! గొప్పపంగతి! అహంతి! ప్రియురాలికోసం ,అహుతి అమరఅహంతి!!"

దూరంనుంచి వస్తున్న యింజను మీద దీపం మృత్యువుయొక్క ఒంటి కన్నులా కనుపించింది! కత్తిని తూర్పుకొని, ధైర్యం పదలపర్చి, కండ్లుమూసుకొని వెల్లికిలా పరున్నాను!

తిరగా ఆ త్రాగుబోతు పేలాపన నెవుల్లోపడ్డది! "హహహా తమ్ముడూ! జీవితం అంటే ఏమనుకున్నావ్? ఒక యుద్ధరంగం! దీనికి భయపడ్డం ఇదేమను మృత్యువులోగల పిరికితనం! అనుభవాలనే సముద్రంలో నే కష్టాలనే గాలి వానలూస్తుంటాయ్! వాటికి తట్టుకొనకపోతేనే ప్రళయం కలుగుతుంది! సుఖదుఃఖాలు మానవత్వంలోని రెండు భాగాలు! ఒకదాని కొసంబించి రెండోదానికి భయపడ్డం పక్షపాతి విరుద్ధం! భయంయొక్క పేరురూపమే చావు! తెలిసిందా? ఓయి పిరికిపందా! ఇదేనా నీ మనుష్యత్వం? ఇదేనా నీ బుద్ధి? అన్ని జీవుల్లో అధిక్యుడవుకదా నీవు యిలానేనా నీవు పంచరించాల్సిందీ? ఛీఛీ! జీవితంలో వచ్చిన కష్టాల్ని యెదుర్కోలేని నీవంటివాడు నిజంగా చావాల్సిందే! బతికివుంటే భూభారం తప్ప వేరేమీలేదు! పో చావు పిరికిపందా! చావు!. యిప్పుడే!. ఈక్షణమే!"

అతనిక్కడ మరి నిల్చోలేదు! ఆంగలు చాచుకుంటూ యెటో వెళ్లిపోయాడు!

నానార్థశివశతకము

శ్రీ పొంగూరు శ్రీనివాసులు

ఈ "నానార్థశివశతకము" పెద్దలు వ్రాసినవో తెలిసికొనుటకు నీ శతకమున నెట్టి యాధారములు కాన్పించుట లేదు కవినామము తెలియకున్నను నిత డెవడో పూర్వకవియనియు, రొంపిచర్ల వాసియనియు, "మల్లుపట్ల రామారెడ్డి"చే పంపాదించబడి, "ఉ. వ. ప్ర శ్రీ గొండూరు కృష్ణమాచార్యు" లవారిచే పరిశీలింపబడి, "వడ్లమూడి రామయ్య" గారిచే ప్రచురింపబడిన ప్రతుల మూలమున తెలియవచ్చెడిది ఈ నానార్థ శివశతకమున కీకయిని గాని, పూర్వకవి స్తుతియనిగాని కృతికర్త పంకి వర్గ వారులుగాని యేనియూ లేకుంటంజేసి ఈ గ్రంథకర్త నామ మరయుట దుస్సాధ్యమైనది.

ఈ శతకము- స్వగ్రామము రొంపిచర్ల యని తెలియవచ్చినను ఈ రొంపిచర్ల యేమండల మందలిదో తెలియకున్నది దీనినిగూర్చి మన్నిగులలో చర్చింప నీ గ్రామము ప్రసిద్ధమైన దనియు, నెల్లూరు జిల్లాయందో, కడప జిల్లాయందో యున్నట్లు జ్ఞాపకమని నుడివిరి ఈ రొంపిచర్ల గ్రామమే కవి స్వగ్రామమని నుడువుట యేలయన రొంపిచర్ల శివునికి కృతినిచ్చుటంబట్టి ఇదియే యతని స్వగ్రామమై యుండనోపునని తలంచుటకు వీలుగనున్నది. ఇంచుక విమర్శించినచో, కవినివాసము రొంపిచర్ల గ్రామమే యని నిర్ధరించుటకు వీలుకలుగదు. ఎట్లందురేమో, కవి రొంపిచర్ల వాసియైనచో అందుండు శివునికి అంకిత మిచ్చుటవచ్చునని గాని, లేకున్న నీయరాదనిగాని నియమమేమున్నది? కవి పేరు గ్రామమునకు చెందినవాడై యుండవచ్చును అతనికి రొంపిచర్ల శివునిపై మక్కువ యొక్కువగా నుండవచ్చును దావంజేసియే యతడా శివునకు తా రచించిన గ్రంథమంకిత మొసగి యుండనోపును ఈ వాదముగూడ సమంజసముగానే యున్నట్లు పొడనూపెడివి. కాని ఏదైనను నీ శతకకవి రొంపిచర్ల వాసిగానైనను లేకున్న తత్ప్రాంతీయుడుగానైన నుండి తీరవలయును

